www.prajajwalanews.com

# ప్రజాజ్వాల

తెలుగు దినపత్రిక

RNI No.APTEL 2010/33400
ప్రజాజ్వాల
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును
చీఫ్ ఎడిటర్ మాదగారి సుగ్రీవుడు, 9441284503

శుక్రవారం | 24-1-2025 | సంపుటి: 14 | సంచిక: 314 | పేజీలు : 8 | వెల : 4/- | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## మీర్‌పేట్ మాధవి హత్య కేసు.. విచారణలో సంచలన విషయాలు

# తెలంగాణకు పెట్టుబడులు.. రూ.1.78 లక్షల కోట్లు

### దావోస్‌లో తెలంగాణకు వచ్చిన పెట్టుబడులపై ప్రభుత్వం ప్రకటన




- తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం
- భారీ ఫలితం సాధించినట్లు వెల్లడి
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన ఒప్పందాల్లో ఇదే రికార్డన్న సర్కార్
- వివిధ కంపెనీలతో పలు కీలక ఒప్పందాలు
- గత ఏడాదితో పోలిస్తే నాలుగింతలు పెరిగిన పెట్టుబడులు
- 49,500 ఉద్యోగాల కల్పనకు అవకాశం

హైదరాబాద్: దావోస్‌లో రికార్డు స్థాయిలో రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు, 49,500 ఉద్యోగాల కల్పనకు సంబంధించి పలు కంపెనీలుతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి భారీగా పెట్టుబడుల సాధన లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం'.. ముందెన్నడూ లేనిరీతిలో భారీ ఫలితాన్ని సాధించినట్లు తెలిపింది. గత ఏడాది జరిగిన సదస్సులో కేవలం రూ.40 వేల కోట్ల పెట్టుబడులు సాధించగా.. ప్రస్తుత సదస్సులో నాలుగింతలకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు పేర్కొంది. ఈ నెల 16న విదేశీ పర్యటనకు బయలుదేరిన రేవంత్‌రెడ్డి బృందం 17 నుంచి 19వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించింది. అనంతరం దావోస్‌కు చేరుకుని మూడురోజుల పాటు డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో పాల్గొంది. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రత్యేక కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఈ బృందంలో ఉన్నారు.

#### సమావేశాలు సక్సెస్ అయ్యాయన్న సర్కారు

దావోస్‌లో పారిశ్రామికవేత్తలతో తెలంగాణ రైజింగ్ బృందం నిర్వహించిన సమావేశాలు విజయవంతమైనట్లు ప్రభుత్వం ప్రకటించింది. అమెజాన్, సన్ పెట్రో కెమికల్స్, టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్, మేఘా ఇంజనీరింగ్ సంస్థలు భారీ పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఐటీ రంగంలో దిగ్గజ కంపెనీలు హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, విప్రో హైదరాబాద్ కేంద్రంగా విస్తరణ ప్రణాళికలు ప్రకటించాయి. డేటా సెంటర్ల రంగంలో అమెజాన్, టిుల్మాన్, ఉర్సా, సిఫి, కంట్రోల్ ఎస్ సంస్థలు పెట్టుబుడులను ప్రకటించాయి. సోలార్ సెల్స్, రాకెట్ తయారీ, రక్షణ రంగంలోనూ భారీ ఎత్తున పెట్టుబడుల ఒప్పందాలు కుదిరినట్లు

(మిగతా 2వ పేజీలో)



# నేతాజీని స్ఫూర్తిగా తీసుకోండి

### విద్యార్థులకు ప్రధాని మోదీ పిలుపు

### పార్లమెంట్ పాత భవనంలో చర్చ

న్యూఢిల్లీ: భావిభారత పౌరులైన విద్యార్థులు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని పరాక్రమ్ దివస్ కార్యక్రమంలో భాగంగా పాత పార్లమెంట్ భవంతిలో నేతాజీ చిత్రపటం వద్ద మోదీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులనుద్దేశించి తర్వాత మోదీ ప్రసంగించారు. ' నాడు స్వరాజ్యం కోసం ప్రజలు ఐక్యంగా మెలిగారు. నేడు ప్రజల మధ్య అదే ఐక్యత సాధిస్తే అది వికసిత భారత్‌కు బాటలు వేస్తుంది. దేశాన్ని బలహీనపరిచే, దేశ ఐక్యతను నీరుగార్చే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. నేతాజీ నుంచి స్ఫూర్తి పొందాలి. అభివృద్ధి చెందిన భారత్‌ను సాధించాలన్న లక్ష్యంగా ముందుకు సాగే మనందరికీ నేతాజీ సదా స్ఫూర్తినందిస్తూనే ఉంటారు.

#### కంఫర్ట్ జోన్‌ను వీడదాం

తర్వాత మోదీ కటక్‌లో జరిగిన పరాక్రమ్ దివస్ కార్యక్రమంలోనూ వర్చువల్‌గా మాట్లాడారు. " నేతాజీ ఎప్పుడూ తాను సౌకర్యవంతమైన జీవితం(కంఫర్ట్‌జోన్‌లో) గడపాలనుకోలేదు. దేశ స్వాతంత్ర్య కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ సాకారం కావాలంటే మనందరం కంఫర్ట్ జోన్‌ను వీడి కష్టించి పనిచేయాలి. ప్రపంచస్థాయి అత్యుత్తమ పనితీరు కనబరచాలి. మెరుగైన పనితీరు మీద దృష్టిపెట్టాలి. అభివృద్ధి చెందిన భారత్‌నే సుభాష్ చంద్రబోస్ కలలుగన్నారు. వికసిత్ భారత్‌ను సాక్ష్యాత్కారింపజేసుకుని నేతాజీకి నిజమైన నివాళులు అర్పిద్దాం" అని అన్నారు.

#### నిజమైన నేత

చర్చలో పాల్గొన్న విద్యార్థులతో మోదీ మాట్లాడారు. నేతాజీ బోధనల్లో నీకేం ఇష్టం? అని ఒక అమ్మాయిని అడగ్గా.. "నాకు మీ రక్తం ఇవ్వండి. నేను మీకు స్వా తంత్ర్యాన్ని ఇస్తా.. అనే మాటలు ఎంతో స్ఫూర్తివంతంగా ఉంటాయి. అన్నింటికన్నా ఆయనకు దేశమే ముఖ్యం. దేశంలో కర్బన ఉద్గారాల వెల్లడిని తగ్గించాలి. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలి. ఇందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు, బస్సులు వాడాలి" అని అమ్మాయి చెప్పింది. దీంతో మోదీ కల్పించుకుని.. " మా ప్రభుత్వం అదే బాటలో పయనిస్తోందికదా. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం 1,200 విద్యుత్ బస్సులను సమకూర్చింది. మరిన్ని అందుబాటులోకి తేనుంది. పీఎం సురక్షా యోజన సైతం తెచ్చాం. ఇంటి పైకప్పుపై సౌరఫలకాల వ్యవస్థ ఏర్పాటుచేసుకుంటే నెలనెలా విద్యుత్ బిల్లుల బాధ ఉండదు" అని మోదీ అన్నారు.

### ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు

# రీ స్కిల్లింగ్ అవసరం

### ::: దావోస్ లో నారా లోకేశ్

**దావోస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఏపీ మంత్రి నారా లోకేశ్**

**ఏఐపై ఆసక్తికరంగా ప్రసంగం.. ఏపీలో ఏఐ యూనివర్సిటీ స్థాపించబోతున్నామని వెల్లడి**



ప్రపంచవ్యాప్తంగా ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ కారణంగా డేటా సైంటిస్టులు, ఏఐ ట్రైనర్లు, ఎథికల్ ఏఐ స్పెషలిస్టులకు డిమాండ్ ఏర్పడుతుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. గ్లోబల్ ఎకానమీస్ & లేబర్ మార్కెట్లపై ఏఐ పరివర్తన ప్రభావం అనే అంశంపై దావోస్ ఆల్పైన్ గోల్డ్ హోటల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి లోకేశ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరం వైట్ షీల్డ్ ఆర్థిక విభాగం మాజీ చీఫ్ జెన్నిఫర్ బ్లాంకే, గూగుల్ డైరక్టర్ (గవర్నమెంట్ ఎఫైర్స్) సెలిమ్ ఎడే సంధానకర్తలు వ్యవహరించారు. సమావేశంలో మంత్రి నారా లోకేశ్ ఏఐ గురించి ఆసక్తికరంగా ప్రసంగించారు. "మ్యానుఫ్యాక్చరింగ్, కస్టమర్ సర్వీస్, డేటా ప్రాసెసింగ్ వంటి రంగాల్లో 25 నుంచి 30 శాతం వరకు టాస్కులు ఆటోమేషన్ అవుతాయి. దీని ప్రభావం ఆయా రంగాల్లో పనిచేసే ఉద్యోగులపై ఉంటుంది. ఏఐ ట్రాన్స్ ఫార్మేషన్ నేపథ్యంలో రీ స్కిల్లింగ్ అవసరం. ఇందుకోసం ప్రభుత్వాలు, కార్పొరేట్లు కలసి

(మిగతా 2వ పేజీలో)



## వచ్చే ఏడాదిలోగా లెండి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

### ::: మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలతో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: మహారాష్ట్ర-తెలంగాణ మధ్య నిర్మిస్తున్న లెండి ప్రాజెక్టును వచ్చే ఏడాది చివరినాటికి పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. నాందేడ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ రవీంద్రచవాన్, మాజీ ఎమ్మెల్యే హనుమంత్‌రావు పాటిల్ నేతృత్వంలోని ఆ పార్టీ బృందం గురువారం సచివాలయంలో ఉత్తమ్‌ను కలవగా, ఈ మేరకు హామీ ఇచ్చారు. 1984లో

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతృప్తిగా లేరు

### ఎక్స్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



### ఫిబ్రవరి 11న సీతారామ ప్రాజెక్టుపై

# టీఏసీ సమావేశం

### ::: తెలంగాణకు శుభవార్త చెప్పిన సీడబ్ల్యూసీ



హైదరాబాద్: తెలంగాణకు కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) శుభవార్త చెప్పింది. సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వరాదన్న ఆంధ్రప్రదేశ్ అభ్యంతరాలను తోసిపుచ్చింది. ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతి ఇచ్చే అంశంపై చర్చించడానికి ఫిబ్రవరి 11న సీడబ్ల్యూసీకి చెందిన టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ(టీఏసీ) సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి జలాల వినియోగంపై ఒప్పందం కుదిరేదాకా లేదా ట్రిబ్యునల్ నీటి పంపకాలు తేల్చేదాకా ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను తదుపరి క్లియరెన్స్ కోసం కేంద్ర జల సంఘానికి పంపించరాదని గోదావరి బోర్డును కోరుతూ ఏపీ లేఖ రాసింది. ఇవేమీ పరిగణనలోకి తీసుకోకుండా సీతారామకు సాంకేతిక అనుమతులు ఇచ్చే అంశంపై చర్చించడానికి సీడబ్ల్యూసీ ముందుకెళ్లనుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ ఎత్తిపో తల పథకాన్ని 2026 మార్చి నాటికి పూర్తి చేసి, 3,28,853 ఎకరాల కొత్త ఆయకట్టుతోపాటు, 3,45,534 ఎకరాల స్థిరీకరించిన ఆయ కట్టును కలుపుకొని 6.74 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లివ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సీతారామ ఎత్తిపో తల పథకాన్ని 2016 ఫిబ్రవరి 18వ తేదీన రూ.7,926.14 కోట్ల

(మిగతా 2వ పేజీలో)

# మీర్‌పేట్ మాధవి హత్య కేసు.. విచారణలో సంచలన విషయాలు

రంగారెడ్డి: రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ చిల్లెలగూడలో జరిగిన దారుణ హత్యపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో పోలీసుల విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. మరో మహిళతో ఉన్న వివాహేతర సంబంధమే ఈ హత్యకు దారి తీసినట్లు విచారణలో భాగంగా గురుమూర్తి నుంచి పోలీసులు వివరాలు రాబట్టారు. పక్కా ప్లాన్ ప్రకారం హత్య చేసిన గురుమూర్తి, ఓ వెబ్ సిరీస్ తరహాలో మృతదేహాన్ని మాయం చేసి తప్పించుకోవాలని చూసినట్టు పోలీసులు నిర్ధారించారు. మీర్‌పేట్‌కు చెందిన మాధవి హత్య కేసులో ఆమె భర్త, నిందితుడు గురుమూర్తిని పోలీసులు నేడు కోర్టులో హాజరుపరచనున్నారు. ఇక, ఇప్పటికే రెండుసార్లు సీన్ రీ–కన్‌స్ట్రక్షన్ చేసిన పోలీసులు. కస్టడీలోకి తీసుకున్న తర్వాత మరోసారి సీన్ రీ–కన్‌స్ట్రక్షన్ చేయనున్నారు. ఈ కేసులో కీలకమైన ఆధారాలను దర్యాప్తు అధికారులు సేకరించారు. సుమారు మూడు గంటల పాటు గురుమూర్తి ఇంట్లో క్లూస్ టీమ్ సోదాలు నిర్వహించింది. అలాగే, సీసీ ఫుటేజ్, ఫోన్ సిగ్నల్ ఆధారంగా కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, మాధవి హత్య కేసులో ఇద్దరు పిల్లల స్టేట్‌మెంట్‌ను కూడా పోలీసులు రికార్డు చేశారు. పిల్లల స్టేట్‌మెంట్ సందర్భంగా కూడా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తమ తల్లి కనిపించకపోయిన తర్వాత ఇంట్లో చెడు వాసన వచ్చినట్టు పిల్లలు తెలిపారు. అలాగే, కుటుంబ సభ్యలను కూడా పోలీసులు విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా.. నిందితుడు విషయాలపై ఆధారపడకుండా పోలీసులు వేర్వేరు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు నిందితుడి ఫోన్ పరిశీలించినప్పుడు మరో మహిళ ఫొటోలు కొన్ని ఉన్నట్లు గుర్తించారు. ఈ నెల 18వ తేదీన నమోదు చేసిన వెంకట మాధవి అదృశ్యం కేసును హత్య కేసు సెక్షన్ల కింద మారుస్తున్నారు. కేసు విషయంలో నేడు కొంత స్పష్టత వచ్చే అవకాశముంది.

### జరిగింది ఇదీ..

ఏపీలోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన పుట్ట గురుమూర్తి, అదే గ్రామానికి వెంకట మాధవికి 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. గురుమూర్తి ఆర్మీలో జవాన్‌గా చేరి నాయక్ సుబేదార్‌గా పదవీ విరమణ పొందాడు. ప్రస్తుతం కంచన్‌బాగ్ డీఆర్‌డీఏలో కాంట్రాక్టు భద్రతా సిబ్బందిగా పని చేస్తున్నారు. గురుమూర్తి కొన్నాళ్లుగా తన సమీప బంధువైన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ విషయం భార్యకు తెలిసి పలుమార్లు గొడవలు జరిగినట్టు సమాచారం. ఈ క్రమంలోనే భార్య అడ్డు తొలగించుకోవాలనే క్రమంలోనే ఆమెను హత్య చేసేందుకు ప్లాన్ వేశాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా గురుమూర్తి తన ఇద్దరు పిల్లల్ని నగరంలోనే ఉండే తన సోదరి ఇంటి దగ్గర దింపాడు. 13, 14 తేదీల్లో మాధవితో కలిసి ఉదయం సోదరి ఇంటికెళ్లి సాయంత్రానికి తిరిగొచ్చేవారు. 15వ తేదీన ఉదయం గురుమూర్తికి భార్యకు గొడవ మొదలైంది. మరో మహిళతో సంబంధం, ఇందుకు సంబంధించి కొన్ని ఫొటోలు భార్య చూసింది. అప్పటికే భార్యను హతమార్చాలని కసితో ఉన్న గురుమూర్తి అనుకున్నంత పని చేశాడు. భార్యను తలమీద కొట్టడంతో ఆమె కిందపడిపోయింది. ఆరు నెలల క్రితం ఓటీటీలో చూసిన వెబ్‌సిరీస్‌లోని పాత్రల తరహాలోనే మృతదేహాన్ని మాయం చేయాలనుకున్నాడు.



ఇందులో భాగంగా మృతదేహాన్ని టాయిలెట్‌లోకి తీసుకెళ్లి ముక్కలుగా నరికాడు.

### శరీరాన్ని ముక్కలుగా చేసి..

ఆ తర్వాత బకెట్ నీళ్లను హీటర్‌తో వేడి చేసి ముక్కల్ని వేశాడు. ముక్కలు మొత్తగా మారాక మాంసాన్ని ఎముకల నుంచి విడదీసి మరో బకెట్లో వేసి రోకలితో దంచి ముద్దగా చేశాడు. ఎముకల్ని ముక్కలుగా చేసి అంతా సంచుల్లో నింపి సమీపంలోని చెరువులో వేశాడు. హత్య తర్వాత దాదాపు రెండ్రోజులు నిద్రలేకుండా ఇదంతా చేసినట్లు నిందితుడు పోలీసులకు చెప్పినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని మాయం చేసిన తర్వాత గదిని నీళ్లతో శుభ్రం చేశాడు. 17వ తేదీ సాయంత్రం భార్య కనిపించడం లేదని వెంకట మాధవి తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పాడు. చిన్న గొడవతో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఫిర్యాదు చేయించాడు. ఈ కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలోనే పోలీసులకు గురుమూర్తి మీద అనుమానమొచ్చింది. మాధవి ఇంటి లోపలికి వెళ్లడం తప్ప బయటకు వచ్చే దృశ్యాలు రికార్డవలేదు. దీంతో గురుమూర్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించినప్పుడు అసలు విషయం బయటపడింది. బుధ, గురువారాల్లో నిందితుడి నివాసాన్ని పరిశీలించిన క్లూస్‌టీం, ఫోరెన్సిక్ బృందాలు నీళ్ల బకెట్, వాటర్ హీటర్‌తో పాటు ఇంట్లో కొన్ని కీలక ఆనవాళ్లు సేకరించాయి. వీటిని పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. బకెట్‌లో వేసి శరీరం ముక్కలు ఉడికించినట్లు కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయి.

### పోలీసులకే ట్విస్ట్..

నిందితుడు చెప్పిన విషయాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్న అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మృతదేహాన్ని చెరువులో విసిరేసినట్లు చెబుతున్నా, అక్కడ ఇంకా ఆధారాలు లభించలేదు. శరీరం ఆనవాళ్లు లభ్యమైనా వెంకట మాధవి పిల్లల డీఎన్ఏతో పోల్చే అవకాశముంది. ఇప్పటి వరకూ ఎలాంటి ఆధారాలు దొరకలేదు. క్లూస్‌టీం, ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదిక కీలకం కానుంది. వెంకట మాధవి అదృశ్యంపై కేసు నమోదు చేశామని, ఆమె ఇంట్లోకి వెళ్తున్న దృశ్యాలు మాత్రమే లభ్యమైనట్లు ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ తెలిపారు.

# ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన

హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు.

### పర్యటన రెండవ రోజు...

పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ (%+ాజ%) ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో చెప్పారు.

### పర్యటన మూడవ రోజు...

గూగుల్ క్లౌడ్: సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు.

పెట్రోనాస్: మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు.

పెప్సీకో: ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు.

బహ్రెయిన్ ప్రతినిధులు: బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మూద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

### బిల్‌గేట్స్‌తో భేటీ

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు.

హిందుస్థాన్ యూనిలీవర్: ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినియోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

సెన్మట్: వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ – స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

డీపీ వరల్డ్: ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ఈ మేరకు చర్చలు జరిపారు. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు.



# ఐటీ నేపథ్యం ఎప్పటికీ నాకు గర్వకారణం

హైదరాబాద్: దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి తనను ఉద్దేశించి పరోక్షంగా చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు 'ఎక్స్'వేదికగా స్పందించారు. 'నన్ను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడవచ్చని అనుకునేవాళ్లకి ఒకటే చెప్పదలుచుకున్నాను. ఐటీ పరిశ్రమలలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి చాలా అవసరం. కానీ సంచుల కొద్దీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకి డబ్బులు పంపడానికి ఇవేమీ అవసరం లేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ముళ్లకు సలాం. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణకు పెట్టుబడులు.. రూ.1.78 లక్షల కోట్లు

ప్రభుత్వం తెలిపింది. వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుయిల్లో పెట్టుబడులకు రాబోయేయే రోజుల్లో మరిన్ని అవకాశాలున్నాయని పేర్కొంది. తెలంగాణ రైజింగ్– 2050 లక్ష్య సాధనపై అంతర్జాతీయ పెట్టుబడిదారులు, వాణిజ్యవేత్తులు, విధాన నిర్ణేతల నుంచి పెద్దయెత్తున సానుకూలత వ్యక్తమైనట్లు ప్రకటించింది. యూనీలివర్, హెచ్‌సీఎల్ టెక్, విప్రో, ఇన్ఫోసిస్, సుహానా మసాలా, ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్, ఫోనిక్స్, అగిలిటీ, స్కైరూట్ ఏరోస్పేస్, జేఎస్‌డబ్ల్యూ కూడా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపింది.

### అనేక రంగాల్లో అనుకూలతలు: సీఎం రేవంత్

'అంతర్జాతీయగా వాణిజ్యానికి పర్యాయపదంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం. సాఫ్ట్‌వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్, తెలంగాణకు అనుకూలతలు ఉన్నాయి. డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీ కండక్టర్లతో పాటు ఇతర రంగాల్లో పురోగతికి కూడా అనేక అవకాశాలు ఉన్నాయి. కోవిడ్ తర్వాత సరఫరా వ్యవస్థలు చైనా బయట అవకాశాలను (చైనా ప్లస్ వన్) అన్వేషిస్తున్న నేపథ్యంలో ఆ అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోంది. వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు క్లస్టర్ల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నాం. ఔటర్ రింగు రోడ్డు లోపలి వైపు సేవలు, ప్రతిపాదిత రీజినల్ రింగు రోడ్డు, ఓఆర్ఆర్ నడుమ తయారీ, ట్రిపుల్ ఆర్ బయట ఉన్న గ్రామీణ తెలంగాణను ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు కేంద్రంగా తీర్చిదిద్దుతాం. ఉద్యోగాల కల్పన, ఆదాయం పెంపు, వాణిజ్య అవకాశాలు, మరింత మెరుగైన సంక్షేమం కోసం ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు సాగుతాం..' అని దావోస్ పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు.

## ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రీ స్కిల్లింగ్ అవసరం

పనిచేయాల్సి ఉంటుంది. భారత్ లో ఏఐ సంబంధిత వనరులకు జాతీయ ఏఐ పోర్టల్ రిపోజిటరీగా పనిచేస్తోంది. వ్యక్తులు, సంస్థలు ఏఐలో అవకాశాలను అన్వేషించడానికి ఈ పోర్టల్ సహాయపడుతుంది. డిజిటల్ ఇండియా మిషన్ ద్వారా నిర్వహిస్తున్న అక్షరాస్యత కార్యక్రమాలు భవిష్యత్ ఏఐ శిక్షణకు పునాదిగా నిలుస్తాయి. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ వంటి జాతీయ–స్థాయి కార్యక్రమాలు, %చీూూాజూవీ%, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ సంయుక్త ప్రయత్నాలు ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్‌లో నైపుణ్యం పెంపొందించడానికి దోహదపడతాయి. ఏపీలో ఏఐ విద్య అభివృద్ధికి గూగుల్ తో సహా ప్రముఖ సంస్థలతో కలసి పనిచేస్తాం. రాష్ట్రంలో తొలి ఏఐ స్కిల్స్ ల్యాబ్‌ని విజయనగరం జిల్లాలోని చీపురుపల్లిలో ఏర్పాటు చేశారు. చీపురుపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు 500 మంది విద్యార్థులు ఇందులో శిక్షణ పొందుతున్నారు. 'ఏఐ ఫర్ ఆల్' కార్యక్రమం కింద ఉపాధ్యాయులు కూడా శిక్షణ తీసుకున్నారు. భవిష్యత్ తరం ఏఐ నిపుణులు, పరిశోధకులు, అభ్యాసకులకు శిక్షణనిచ్చేందుకు ఏఐ విశ్వవిద్యాలయాన్ని స్థాపించబోతున్నాం" అని మంత్రి లోకేశ్ వివరించారు.


## కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతృప్తిగా లేరు

### ::: ఎక్స్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఏ వర్గానికి చెందిన ప్రజలూ సంతృప్తికరంగా లేరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. ఈ మేరకు గురువారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 'విద్యార్థులు, యువకులు, మహిళలు, రైతులు, కార్మికులు, వ్యాపారులు ఎవరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంతృప్తికరంగా లేరన్నమాట వాస్తవం. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ లేదు. యువతకు ఇస్తామన్న రూ.4వేల నిరుద్యోగ భృతి లేదు, ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు లేదు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతి నెల ఇస్తామన్న రూ.2,500 ఆర్థిక సహాయం రాలేదు. రైతులకు చేస్తామన్న రుణమాఫీ పూర్తి చేయరు, రైతు భరోసా కూడా అరకొరే. ఆటో డ్రైవర్లు మొదలుకొని గీత కార్మికుల వరకూ కార్మికులకు ఇస్తామన్న భరోసా దొరకదు. దళితులకు ఇస్తామన్న రూ.12 లక్షలు మరిచిపోయారు. బెదిరింపులతో వ్యాపారాలకు అనువైన వాతావరణాన్ని దెబ్బ తీశారు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత హామీలకు అంతేలేదు. సామాన్య ప్రజలు మొదలుకొని తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అసంతృప్తితో ఉన్నారు..' అని వ్యాఖ్యానించారు.

## ఫిబ్రవరి 11న సీతారామ ప్రాజెక్టుపై టీఏసీ సమావేశం

అంచనాలతో ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇవ్వగా, ఆ తర్వాత 2018 ఆగస్టులో రూ.13,057 కోట్లకు అంచనాలను సవ రించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ ప్రాజెక్టు డీపీఆర్‌కు సీడబ్ల్యూసీలోని డైరెక్టరేట్లన్నీ క్లియరెన్స్ ఇచ్చాయి. ఆ తర్వాత డీపీఆర్‌ల పరిశీలన కోసం కేంద్ర జలశక్తి శాఖ గతంలో జారీ చేసిన 'ఫ్లో చార్ట్'ప్రకారం గోదావరి బోర్డుకు పంపించారు. ఆ డీపీఆర్‌ను బోర్డు పరిశీలించి, ఏపీ అభ్యంతరాలు/అభిప్రా యాలు జతచేసి, టీఏసీ క్లియరెన్స్ కోసం సీడబ్ల్యూసీకి పంపించింది. ఇటీవల సీడబ్ల్యూసీ కొత్త చైర్మన్ ముకేష్‌కుమార్ సిన్హా రావడంతో టీఏసీ సమావేశానికి రూట్ క్లియర్ అయ్యింది. దీంతో ఫిబ్రవరి 11న సీతారామతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మరో రెండు ప్రాజెక్టులకు సాంకేతిక అనుమతిపై చర్చించడానికి టీఏసీ నిర్వహించనున్నట్టు గురువారం రాత్రి కేంద్ర జలవనరుల సంఘం సమాచారం ఇచ్చింది. టీఏసీ క్లియరెన్స్ వచ్చాక, ఇక అపెక్స్ కౌన్సిల్ అనుమతి రావాల్సి ఉంటుంది. అది లభిస్తే... ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు లభించనట్టే అవుతుంది.



## వచ్చే ఏడాదిలోగా లెండి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

రూ.2183.88 కోట్ల అంచనావ్యయంతో నాందేడ్ జిల్లా ముఖేడ్ తాలూకా వద్ద ప్రారంభించిన లెండి భారీ ప్రాజెక్ట్ పూర్తయితే తెలంగాణలో 38,573 ఎకరాలు, మహారాష్ట్రలో 27,710 ఎకరాలు సాగులోకి వచ్చేది. రెండు రాష్ట్రాల ఒప్పందం ప్రకారం అటు మహారాష్ట్ర ఇటు తెలంగాణ ఈ ప్రాజెక్ట్‌పై రూ.1040.87 కోట్లు ఖర్చు చేసి ఎర్త్ డ్యామ్ పనులు 70%, స్పిల్‌వే పనులు 80% పూర్తి చేయగా, కాల్వల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయన్నారు. పైపుల ద్వారా నీటి సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు చెప్పారు. భూనిర్వాసితులు అడ్డు పడడంతో 2011లో అర్ధాంతరంగా నిలిచిపోయిన పనులను తిరిగి పునరుద్ధరించడంతోపాటు నదీగర్భంలోని మట్టి పనులను పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

# సంపాదకీయం

## రేషన్ కార్డులు అర్హులకు దక్కినపుడే ఆహారభద్రత!

రాష్ట్రంలో జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం మళ్ళీ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటామని, గతంలో ప్రజాపాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలో...రాష్ట్రంలో జనవరి 21 నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం మళ్ళీ ప్రజల వద్ద దరఖాస్తులు తీసుకుంటామని, గతంలో ప్రజాపాలనలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలో పెట్టుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామనీ, ఇకపై అర్హులకు ఆహార భద్రత కార్డుగా ఇచ్చే స్మార్ట్ కార్డ్ వాడి రేషన్ దుకాణాల నుంచి బియ్యం తీసుకోవచ్చని కూడా నిర్ణయించారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ వెబ్‌సైట్ అందిస్తున్న వివరాల ప్రకారం అంత్యోదయ అన్న యోజన, అన్నపూర్ణ కార్డులు సహా మొత్తం రేషన్ కార్డుల ద్వారా ప్రస్తుతం రాష్ట్రంలో ప్రస్తుత రాష్ట్ర జనాభా 3,81,00,000 మందిలో 2,81,63,759 మంది రేషన్ లబ్ధిదారులుగా ఉన్నారు.జీడీపీ, జీఎస్‌డీపీ ఆధారిత ప్రజల తలసరి ఆదాయం గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వాలు చెప్పుకున్నప్పటికీ, దేశంలో పేదరికం, ఆకలి, నిరుద్యోగం తగ్గడం లేదు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు మన దేశం ఇంకా చాలా దూరంలో ఉంది. దేశంలో, రాష్ట్రంలో అనారోగ్య మరణాలు, అకాల మరణాలు పెరిగిపోతున్నాయి. స్త్రీలలో, పిల్లల్లో రక్తహీనత పెరుగుతున్నది. ఆహార భద్రత చట్టం కింద కార్బోహైడ్రేట్స్ అందించడానికి బియ్యం, గోధుమల లాంటివి నెలకు ఐదు కిలోలు ఉచితంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తున్నప్పటికీ, నిజమైన పోషకాహార భద్రత మెజారిటీ ప్రజలకు ఇప్పటికీ అందడం లేదు.

భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లక్షల కోట్లు ఖర్చు పెట్టి, ప్రజలకు చవక ధరలకు ఆహారాన్ని అందిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, దేశ జీడీపీలో ఆహార సబ్సిడీపై కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఖర్చు వాటా 2014-15లో 0.9 శాతం కాగా, అది 2024-25 నాటికి 0.6 శాతానికి పడిపోయింది. కరోనా కాలంలో ఒక్క సంవత్సరం 2020-21లో మాత్రమే అది జీడీపీలో 2.7 శాతానికి చేరింది. నిజానికి కేంద్ర ప్రభుత్వం జీడీపీలో కనీసం 5 శాతం కేటాయించినా అన్ని ముఖ్యమైన ఆహార ఉత్పత్తులు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సబ్సిడీ ధరలపై అందించవచ్చు.సమగ్ర కుటుంబ సర్వే నివేదికపై మార్చి 2019లో ప్రభుత్వ ప్రెజెంటేషన్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డులు పొందడానికి అర్హులు ఎవరంటే దళిత కుటుంబాలుబీ అత్యంత వెనుకబడిన ఆదివాసీ తెగల కుటుంబాలుబీ ఇతర గిరిజన కుటుంబాలుబీ దినసరి కూలీ కుటుంబాలుబీ ఇంట్లో ఒక్క గది మాత్రమే ఉన్న కుటుంబాలుబీ మట్టితో కట్టిన ఇల్లు, తాత్కాలిక షెల్టర్, పాక్షికంగా ధ్వంసం అయిన రెండు గదుల ఇల్లు ఉన్న కుటుంబాలుబీ అనాథలు, వికలాంగులు ఉన్న కుటుంబాలు, శాశ్వత నివాసం లేని సంచార జాతుల కుటుంబాలుబీ ఇతర చోట్ల శాశ్వత నివాసం ఉన్న సంచార జాతులుబీ ఇప్పటికీ వృత్తిలో ఉన్న చేతి వృత్తుల కళాకారులు.ఆహార భద్రత రేషన్ కార్డు మంజూరు చేయడానికి ప్రధాన మార్గదర్శకం గ్రామీణ ప్రాంతంలో లక్షన్నర లోపు ఆదాయంబీ పట్టణ, నగర ప్రాంతాలలో 2 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండడం. ఈ ఆదాయాన్ని నిర్ధారించడానికి ప్రాతిపదిక రెవెన్యూ శాఖ అధికారులు ఎంక్వైరీ చేసి ఆదాయ సర్టిఫికెట్ జారీ చేయటం. కుటుంబ సభ్యులు ఇచ్చే సమాచారం కాకుండా, ఈ అధికారులకు మరో రూపంలో కుటుంబ ఆదాయాన్ని తెలుసుకునే మార్గమేమీ లేదు. రెవెన్యూ అధికారులు అవినీతికి పాల్పడి, ఒక కుటుంబానికి అతి తక్కువ ఆదాయం చూపిస్తూ ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీ చేస్తే దానికి ఎంత క్రెడిబిలిటీ ఉన్నట్లు?తెలంగాణ గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రైవేట్ రంగ సంస్థలలో ముఖ్యంగా వివిధ వ్యాపార, వాణిజ్య, సేవా రంగ సంస్థలు ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతున్న దశలో నెలసరి వేతనంపై ఆధారపడి బతుకుతున్న వారి సంఖ్యపై ఎవరికీ స్పష్టత లేదు. అలాగే వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్యపై కూడా స్పష్టత లేదుఅదనపు పని గంటలు పని చేస్తే, అదనపు వేతనం చెల్లిస్తారన్న గ్యారంటీ లేదు. ఇవన్నీ ప్రైవేట్ రంగ ఉద్యోగులకు, కార్మికులకు అందేలా చూడాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది. కానీ గత మూడు దశాబ్దాలుగా కార్మిక శాఖ ఆ బాధ్యత తనది కాదన్నట్లుగా వ్యవహరిస్తున్నది.ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందుతున్న వారి ఆదాయాలు స్పష్టంగా తెలుసుకునే అవకాశం ఎంత మాత్రం లేదు. కాబట్టి రేషన్ కార్డు కావాలనుకున్న ప్రతి కుటుంబం మార్గదర్శకాలకు అనుగుణంగా స్వయం ప్రకటిత డిక్లరేషన్‌తో, ఆదాయం చెప్పి దరఖాస్తు చేసుకుంటున్నది. కానీ నిజానికి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దినసరి కూలీలను, పీస్ రేట్లపై పని చేస్తున్న హమాలీ కార్మికులను, ఇళ్ళలో పనిచేసే లక్షలాది మహిళా కార్మికులను, ప్రభుత్వంలోనూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను, కార్మికులను, గత ఐదారేళ్లుగా కొత్తగా రంగంలోకి వచ్చిన గిగ్ అండ్ ప్లాట్‌ఫారం శ్రామికులను, ముఖ్యంగా రవాణా రంగంలో వచ్చిన ఓలా, ఊబర్ లాంటి ప్రైవేట్ సంస్థలలో స్వంత కారుతో, లేదా కారు కిరాయికి తీసుకుని జీవనోపాధి ఏర్పాటు చేసుకుని క్యాబ్ నడుపు కుంటున్న వారిని, ఇతర ప్రమాణాల రీత్యా పేదరికంలో ఉన్న వారిగా పరిగణించాలి. వారికి రేషన్ కార్డు మంజూరు చేయడానికి, ఇప్పటి వరకూ అమలైన మార్గదర్శకాలలో వెంటనే మార్పులు చేయాలి.

**-ఎడిటర్**

## ట్రంప్ సుంకాలు విధిస్తే భయపడం, ఊరుకోం


కెనడా నుంచి దిగుమతయ్యే వస్తువులపై ఫిబ్రవరి 1 నుంచి 25 శాతం సుంకాన్ని వసూలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కెనడా అధ్యక్షుడు జస్టిన్ ట్రుడో ధీటుగా స్పం దించారు. కెనడా నుంచి దిగుమతయ్యే వస్తువులపై ఫిబ్రవరి 1 నుంచి 25 శాతం సుంకాన్ని వసూలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై కెనడా అధ్యక్షుడు జస్టిన్ ట్రుడో ధీటుగా స్పం దించారు. ట్రంప్ సుంకాలు విధించినంత మాత్రానా భయపడమని, తామేంటో ఆయనకు చూపిస్తామని, కెనడా పౌరుల ప్రయోజనాలే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. అలాగే, కెనడా నుంచి అమెరికాలోకి చొరబాట్లు విచ్చల విడిగా జరుగుతున్నాయని, ఫెంటనిల్ రవాణా జరుగుతోందని ట్రంప్ చేసిన ఆరోపణలపైనా ట్రుడో స్పందించారు. సరిహద్దులో భద్రత పెంపు అంశంపై చర్చలు జరిపేందుకు కెనడా ఎప్పుడూ సిద్ధమేనని తెలిపారు. ఇక, కెనడాలోని సహజ వనరులను వినియోగించుకోకుండా అమెరికా బలమైన ఆర్థిక శక్తిగా నిలబడలేదనే విషయాన్ని ట్రంప్ మరచిపోకూడదని వ్యాఖ్యానించారు.

## నేతాజీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి..!



నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి 23) ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు.సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు.నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఓల్డ్ పార్లమెంట్ హౌస్ సెంట్రల్ హాల్‌లో వివిధ పాఠశాల విద్యార్థులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమై దేశ భవిష్యత్తు గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రధాని మోదీ విద్యార్థులతో సమావేశమైన 3.27 నిమిషాల వీడియోను కూడా పంచుకున్నారు.ఈ సందర్భంగా, 2047 నాటికి మీ లక్ష్యం ఏమిటని ప్రధాని మోదీ విద్యార్థులను అడిగారు. దానిపై పిల్లలు దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని చెప్పారు. 2047 నాటికి మా తరం పూర్తిగా సిద్ధమవుతుందని పిల్లలు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతాయన్నారు. అక్కడికి వచ్చిన విద్యార్థినులతో సంభాషిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ ఉదయం వారు ఇంటి నుంచి ఎన్ని గంటలకు బయలుదేరి ఇక్కడికి వచ్చారని అడిగారు. లంచ్ బాక్స్ తీసుకురాలేదా అని, కార్యక్రమం తర్వాత భోజనం ఎలాగా అంటూ ప్రధాని మోదీ నవ్వుతూ పలకరించారు.ఈ రోజు ఎందుకు ప్రత్యేకమైన రోజు అని బాలికలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన ఎక్కడ జన్మించారని ప్రధాని ఆరా తీశారు. నేతాజీ ఒడిశాలోని కటక్‌లో పుట్టారని విద్యార్థినులు తెలిపారు. ఒడిశాలోని కటక్‌లో ఓ పెద్ద ఫంక్షన్ జరుగుతోందని మోదీ స్వయంగా చెప్పారు. "తుమ్ ముఝే ఖూన్ దో, మైన్ తుమ్హే ఆజాదీ దూంగా!" "నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను" అనే బోస్ నినాదం గురించి ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యోదయ యోజన గురించి విద్యార్థులకు వివరించారు.


## మరుగున పడ్డ అపురూప నది జాడ.. అంతర్వాహిని సరస్వతి రహస్యం ఏంటో..?



ఇప్పుడు మహా కుంభమేళా జరుగుతున్న ప్రయాగ్‌రాజ్‌ని త్రివేణి సంగమం అని కూడా పిలుస్తారు. ఇక్కడే గంగ, యమున, సరస్వతి నదులు కలుస్తాయని హిందువుల విశ్వాసం. అయితే గంగ, యమునా నదులు కనిపిస్తాయి. సరస్వతి కనిపించదు. అయితే అది అంతర్వాహిని అని, భూమి కింద నుంచి ప్రవహిస్తుందని చెబుతారు. రెండు వేర్వేరు సంఘటనలు.. మరుగున పడ్డ ఒక అపురూప విషయాన్ని మళ్లీ తెర పైకి తీసుకుని వచ్చాయి. అదే సరస్వతీ నది. వేదాల్లో సరస్వతీ నది ప్రస్తావన ఉంది. అదే ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది అని చెబుతారు. ఈ నది మనకు భౌగోళికంగా కనిపించదు. అయితే భూమి కింద అంతర్వాహినిగా ప్రవహిస్తోందని చెబుతారు. అయితే ఇటీవల జరిగిన రెండు సంఘటనలు.. సరస్వతీ నది ఉనికిని ఎలా నిర్ధారిస్తున్నాయో చూద్దాం. కొద్ది రోజుల క్రితం రాజస్థాన్ ఎడారిలో, ఓ రహస్య సరస్సు అనుకోకుండా బయటపడింది. జైసల్మేర్‌లోని మోహన్‌గఢ్‌లో ఓ రైతు తన పొలంలో ట్యూబ్‌వెల్ కోసం డ్రిల్లింగ్ చేయిస్తుండగా ఆకస్మాత్తుగా భూమి నుంచి జలధార ఉబికివచ్చింది. నీటితో పాటు గ్యాస్ బయటకు రావడంతో అందరూ ఉలిక్కిపడ్డారు. అందరూ చూస్తుండగానే ఆ ప్రాంతమంతా జలమయమయ్యింది. ఓ పెద్ద సరస్సు ఏర్పడింది. లారీతో పాటు డ్రిల్లింగ్ మిషన్ కూడా నీటిలో మునిగిపోయింది. ఆ ప్రాంతమంతా నీటితో నిండిపోయింది. దీంతో స్థానికులను ఆ ప్రాంతం నుంచి ఖాళీ చేయించారు అధికారులు. అదే సరస్వతి నది అని చెబుతున్నారు స్థానికులు. వేల సంవత్సరాల క్రితం ఈ ప్రాంతం గుండా సరస్వతీ నది ప్రవహించేది అని, ఆ తర్వాత అది భూమిలోకి ఇంకిపోయిందని చెబుతారు. ఆ నదికి సంబంధించిన నీటి ఊటల నుంచే ఈ సరస్సు బయటకు వచ్చిందని స్థానికులు చెబుతున్నాడు. ఇక కొద్ది రోజుల క్రితం హర్యానా లోని రాఖీగర్హి ప్రాంతంలో పురావస్తు పరిశోధకులు తవ్వకాలు జరుపుతుండగా, భూగర్భంలో కొన్ని భారీ రిజర్వాయర్లు బయటపడ్డాయి. అవి 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పుతో పాటు నాలుగు అడుగుల లోతు ఉన్నాయి. సరస్వతీ నది ఉపనది అయిన దృషద్వతి నీటిని నిల్వ చేసేందుకే, నాటి ప్రజలు ఈ భారీ భూగర్భ సంపులను నిర్మించారని చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు. అయితే 3 వేల సంవత్సరాల క్రితమే.. దృషద్వతి, సరస్వతి నదులు క్రమేపీ ఇంకిపోతుండడంతో, నీటి నిల్వ కోసం నాటి ప్రజలు, ఈ వాటర్ రిజర్వాయర్లను నిర్మించారని చరిత్రకారులు భావిస్తున్నారు. ఈ రాఖీగర్హి ప్రాంతం.. ఇండస్ వ్యాలీ సివిలైజేషన్‌కు సంబంధించిన ప్రాంతం. అంటే దాదాపు ఐదారు వేల ఏళ్ల కాలం నాటి సింధు నది నాగరికతకు సంబంధించిన ప్రాంతం. ఇది పంజాబ్, హర్యానా, రాజస్థాన్‌తో పాటు పాకిస్తాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా విస్తరించి ఉంది. ఇక 2018లో కూడా ఇస్రో శాటిలైట్ చిత్రాలు సరస్వతీ నది ఉనికిని నిర్ధారించాయి. అప్పట్లో పార్లమెంట్‌కు ఇస్రో సమర్పించిన పత్రాల్లో ఈ విషయం ఉంది. సరస్వతీ నది ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రవహించేదో, శాటిలైట్ ఇమేజెస్ ద్వారా ఇస్రో నిర్ధారించింది. అయితే 3 వేల సంవత్సరాల క్రితం వచ్చిన వాతావరణ మార్పులు, భూ భౌగోళిక మార్పులతో సరస్వతీ నది, దాని ఉపనది అయిన దృషద్వతి ఎండిపోయి, భూమిలోకి ఇంకిపోయాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అసలు ఈ సరస్వతీ నది ఎక్కడ పుట్టింది, ఎక్కడ సముద్రంలో కలిసేదో చూద్దాం. సరస్వతీ నది పుట్టుక హిమాలయాలు.. మంచు పర్వతాల్లో ఉద్భవించిన సరస్వతీ.. హిమాచల్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్ మీదుగా ప్రవహించింది. చివరికి అరేబియా సముద్రంలో సంగమం అయ్యినట్లు చరిత్ర చెబుతోంది. 9వేల నుంచి 4 వేల సంవత్సరాల క్రితం వరకు సరస్వతీ నది ప్రవహించిందని ఇస్రో పరిశోధనలు సూచిస్తున్నాయి. 3 వేల ఏళ్ల క్రితం వాతావరణ, భూ భౌగోళిక మార్పులు కారణంగా, వర్షాలు కురవక ఎండిపోయిన సరస్వతి, దృషద్వతి నదులు ఎండిపోయాయి.

ఇప్పుడు మహా కుంభమేళా జరుగుతున్న ప్రయాగ్‌రాజ్‌ని త్రివేణి సంగమం అని కూడా పిలుస్తారు. ఇక్కడే గంగ, యమున, సరస్వతి నదులు కలుస్తాయని హిందువుల విశ్వాసం. అయితే గంగ, యమునా నదులు కనిపిస్తాయి. సరస్వతి కనిపించదు. అయితే అది అంతర్వాహిని అని, భూమి కింద నుంచి ప్రవహిస్తుందని చెబుతారు. రాజస్థాన్‌లో ఇటీవల బయటపడ్డ భూగర్భ సరస్సు, రాఖీగర్హిలో బయటపడ్డ భారీ నీటి రిజర్వాయర్లు.. ఇవన్నీ సరస్వతీ నది ఉనికిని నిర్ధారిస్తున్నాయని చరిత్రకారులు భావిస్తున్నారు.

## జన్మతః పౌరసత్వ హక్కు రద్దు ఉత్తర్వుపై 22 రాష్ట్రాలు కోర్టుకు



అమెరికాలో డెమొక్రాట్ల పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు కోర్టులను ఆశ్రయించాయి. అమెరికాకు అక్రమంగా వలస వచ్చేవారికైనా.. సక్రమంగా విద్యార్థి/ఉద్యోగ/పర్యాటక వీసాపై వచ్చినవారికైనా అమెరికాలో పిల్లలు పుడితే వారికి ఆటోమేటిగ్గా ఆ దేశ పౌరసత్వం లభించేలా 1868లో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా హక్కు కల్పించిన సంగతి తెలిసిందే.పౌరహక్కుల సంస్థలతోపాటు.. ఒక గర్భిణి కూడా న్యాయస్థానానికి!ఇష్టానుసారంగా చట్టాల్ని మార్చడానికి ట్రంప్ రాజు కాదని ధ్వజం పుట్టుకతో పౌరసత్వ హక్కును రద్దు చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వును సవాల్ చేస్తూ.. అమెరికాలో డెమొక్రాట్ల పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు కోర్టులను ఆశ్రయించాయి. అమెరికాకు అక్రమంగా వలస వచ్చేవారికైనా.. సక్రమంగా విద్యార్థి/ఉద్యోగ/పర్యాటక వీసాపై వచ్చినవారికైనా అమెరికాలో పిల్లలు పుడితే వారికి ఆటోమేటిగ్గా ఆ దేశ పౌరసత్వం లభించేలా 1868లో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా హక్కు కల్పించిన సంగతి తెలిసిందే. ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ తాజాగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆయన ఉత్తర్వు జారీ చేయగానే ఆ హక్కు రద్దు అయిపోదని.. ట్రంప్ సర్కారు దీనిపై చట్టపరమైన సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఒకవేళ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ హక్కును రద్దు చేయాలనుకున్నా కూడా అది చాలా సుదీర్ఘమైన, సంక్లిష్టమైన ప్రక్రియ అని హక్కుల కార్యకర్తలు మంగళవారమే స్పష్టం చేశారు. వారి మాటలను నిజం చేస్తూ అమెరికాలోని 22 రాష్ట్రాల అటార్నీ జనరళ్లు రెండు కోర్టుల్లో వ్యాజ్యాలు వేశారు. జన్మతః పౌరసత్వ హక్కును రద్దు చేస్తూ ఉత్తర్వును ఇవ్వడం ద్వారా.. ప్రెసిడెంట్ తనకున్న అధికారాలను మీరారని, అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని ఆ వ్యాజ్యాల్లో పేర్కొన్నారు. ఆ ఉత్తర్వును అనుమతిస్తే.. ఏటా అమెరికాలో జన్మించే దాదాపు 1.5 లక్షల మంది వలసదారుల పిల్లలు పుట్టుకతో పౌరసత్వ హక్కును కోల్పోతారని ఆందోళన వెలిబుచ్చారు. అధ్యక్షుడికి ఎన్ని విస్తృత అధికారాలు ఉన్నప్పటికీ.. ఆయన రాజు కాదని, ఇష్టానుసారంగా చట్టాలను మార్చేయలేరని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."ఒక్క సంతకంతో అధ్యక్షుడు 14వ రాజ్యాంగ సవరణ ఉనికినే లేకుండా చేయలేరు" అని న్యూజెర్సీ అటార్నీ జనరల్ మాట్ ప్లాట్‌కిన్ స్పష్టంచేయగా.. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను లాగేసుకునే అధికారం ప్రెసిడెంట్ ట్రంప్‌కు ఎంతమాత్రం లేదని మసాచుసెట్స్ అటార్నీ జనరల్ ఆండ్రియా జాయ్ క్యాంప్‌బెల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, జన్మతః పౌరసత్వ హక్కు ద్వారానే అమెరికా పౌరసత్వం పొంది, అక్కడే పెరిగి, అమెరికాలో తొలి చైనిస-అమెరికన్ అటార్నీ జనరల్‌గా ఎన్నికైన కనెక్టికట్ అటార్నీజనరల్ విలియం టాంగ్ అయితే.. దీన్ని తన వ్యక్తిగత వ్యాజ్యంగా పరిగణిస్తానని పేర్కొన్నారు. డెమొక్రాట్ పాలిత రాష్ట్రాలతోపాటు.. అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్ వంటి సంస్థలు, వలసదారులకు సంబంధించిన సంస్థలు, మార్చి నెలలో ఒక బిడ్డకు జన్మనివ్వబోతున్న తల్లి సైతం ఈ ఉత్తర్వుపై కోర్టుల్లో వ్యాజ్యాలు దాఖలు చేయడం గమనార్హం. అమెరికా ప్రజాప్రతినిధుల సభ సభ్యులు, భారత సంతతికి చెందిన ఆర్‌వో ఖన్నా, శ్రీతానేదార్, ప్రమీలా జయపాల్ కూడా ట్రంప్ ఉత్తర్వులను ఖండించారు. వైట్‌హౌస్ వర్గాలు మాత్రం.. ఈ కేసులను వామపక్షవాదుల ప్రతిఘటనకు పొడిగింపుగానే చూస్తామని, ఆయా రాష్ట్రాలను కోర్టుల్లోనే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించాయి. "ఏటికి ఎదురీది, ప్రజల కోరికను తిరస్కరించడమా లేక అధ్యక్షుడు ట్రంప్‌తో కలిసి ముందుకు సాగడమా.. ఈ రెండింటిలో ఏదో ఒకదాన్ని తీవ్ర భావజాలం ఉన్న వామపక్షవాదులు ఎంచుకోవచ్చు" అని వైట్‌హౌస్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ హారిసన్ వ్యాఖ్యానించారు.

## అక్కడి స్కూల్ ఆవరణలో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు మెయిల్.. ఎక్కడంటే..



ఓ పాఠశాలకు బాంబు బెదిరితో అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది.. నగరంలోని జోగేశ్వరి, ఓషివారా ప్రాంతంలో గల పాఠశాల ఆవరణలో బాంబు పెట్టామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందంతో పాఠశాలకు చేరుకుని ప్రతి చోటా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ముంబైలోని జోగేశ్వర్ పరిసరాల్లోని ఓ ప్రైవేట్ పాఠశాలకు బాంబు బెదిరింపు వచ్చింది. పాఠశాల మైదానంలో అమర్చినట్టుగా వచ్చిన మెయిల్ తో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఘటనా స్థలంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఈ ఘటన ఒక్కసారిగా తీవ్ర కలకలం రేపింది. ముంబైలోని ఓ పాఠశాలకు బాంబు బెదిరితో అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది.. నగరంలోని జోగేశ్వరి, ఓషివారా ప్రాంతంలో గల పాఠశాల ఆవరణలో బాంబు పెట్టామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందంతో పాఠశాలకు చేరుకుని ప్రతి చోటా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదని తెలిసింది. బెదిరింపు మెయిల్‌ను పంపిన వ్యక్తి అందులో అఫ్జల్ గ్యాంగ్ పేరును ప్రస్తావించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

# నిజాంపేట్ అభివృద్ధికి కృషి చేస్తాం

## -పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొలను శ్రీనివాస్ రెడ్డి






**నిజాంపేట్, ప్రజాజ్వాల:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,మేయర్ నీలగోపాల్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డిలతో కలిసి గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మెయిన్ రోడ్డు మంజీరా వాటర్ ట్యాంక్, వెంకటరాయ నగర్, సెట్విన్ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ మరియు సాయినాథ్ నగర్ కాలనీ శివాలయం వద్ద టాయిలెట్స్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి రాజేశ్వరి వెంకయ్య చౌదరి, చిట్ల దివాకర్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మాజీ సర్పంచ్ వడ్ల నాగా చారి, జగన్ యాదవ్, జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, డివిజన అధ్యక్షులు మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, కృష్ణమరాజు, ఏలూరు సత్య (నాని), శ్రీశైలం యాదవ్, పృధ్వి, వర్మ రాజు, మౌలేశ్వరరావు, చెరుకుపల్లి మహేష్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు, కాంగ్రెస్ పార్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ఎన్నికల సమారోహ సభ





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
ఎన్నికల సమారోహ సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అభినందనలు అని వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ తెలిపారు. గురువారం జె ఎన్ టి యుసి కుత్బుల్లాపూర్ డివిజన్ ఆఫీస్ ప్రాంగణంలో మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల సమారోహ సభ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వాటర్ వర్క్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కె రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులు జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సి. సతీష్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు భారీ ఎత్తున పాల్గొని త్రిశూలం గుర్తుకే మన ఓటు అని నినాదాలు చేస్తూ, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికల గురించి, భవిష్యత్తు కార్యాచరణ పై పలువురు నాయకులు వివరిస్తూ సభను కొనసాగించారు, అదేవిధంగా ఈ సభకు తరలివచ్చిన యూనియన్ నాయకులకు, సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు, కృతజ్ఞతలు అని వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ తెలిపారు.

# ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరికి శుభాకాంక్షలు

## - తెలిపిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్





**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల**
ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన శివరాత్రి యాదగిరి గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే కెపి వివేకానంద్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనజ అశోక్, మేడ్చల్ జిల్లా కోశాధికారి కే పరశురాం గౌడ్ ,కుత్బుల్లాపూర్ అధ్యక్షులు కే శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి జి తిరుపతిరెడ్డి , కే నర్సిరెడ్డి కోశాధికారి, వైస్ ప్రెసిడెంట్ ఛాయాదేవి, గండి మైసమ్మ అధ్యక్షులు బర్మా ప్రవీణ్, జాయింట్ సెక్రెటరీ బల్వంత్ , జాయింట్ సెక్రెటరీ శకుంతల మొదలగువారు పాల్గొన్నారు.

# రంగారెడ్డి నగర్‌లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి లోని వెంకట్రామా రెడ్డి నగర్ లో గురువారం నేతాజీ యువజన సంఘం వారు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అజాద్ హింద్ ఫౌజ్ సేనాని, బ్రిటిష్ వారి దాస్య శృంకలాల నుండి భరత జాతిని విముక్తి గావించ డానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన యోధుడు నేతాజీ అని , నేటి తరం యువత ఆయనను ఆదర్శం గా తీసుకుని తమ వంతు భాధ్యత గా దేశ సేవకు ముందుండాలని కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు జల్దా లక్ష్మి నాధ్, కార్తీక్ గౌడ్, రషీద్, సంతోష్, కనక రాజు, సంతోష్ బాబు,అన్సార్,సాయి,రాజేష్, మెహబూబీ, తిమ్మయ్య, నీలగిరి, అలాఉద్దీన్, కిరణ్ పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం సందర్శించిన సీఐ నర్సింహా






**జగద్గిరిగుట్ట,ప్రజాజ్వాల:**
జగద్గిరిగుట్ట షిర్డీహిల్స్ లోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో సీఐ నర్సింహా నరసింహ గురువారం సందర్శించారు. అదేవిధంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని చెప్పారు. కాబట్టి వారి ఆధ్వర్యంలో షిరిడి హిల్స్ కాలనీ వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సీఐ నరసింహ చుట్టుపక్కల బస్తి ప్రజల భద్రత కొరకు ప్రధాన చౌరస్తాలోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోమని సూచించారు. వారు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ తరఫున కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన ఆలయ కమిటీ సభ్యులని సీఐ నర్సింహా అభినందించారు.

# ఎగ్జామ్ మెటీరియల్ డిక్షనరీ పంపిణీ




**తిరుమలగిరి, ప్రజాజ్వాల:**
తిరుమలగిరి మండలం గుండెపురి జెడ్ పి హెచ్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పెన్సిల్ ఎగ్జామ్ మెటీరియల్ డిక్షనరీ గ్రామర్ బుక్, దాత రేవూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సావానీ సోమేశ్, సెక్రటరీ దేవులపల్లి గణేష్ , ట్రెజరర్ డాక్టర్ రమేష్, మరియు రామచంద్రన్ గౌడ్, గిరి గౌడ్ ,లక్ష్మణ్ బుక్క, శ్రీనివాస్, సుందర్ తదితరులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగన్యుడు నేతాజీ చంద్రబోస్

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగన్యుడు నేతాజీ చంద్రబోస్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ స్మరించుకున్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగన్యుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా భారతదేశ సైన్యాధిపతిగా వారి సేవలు మరువలేనివాన్నారు. ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహా రావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమిలతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# వైద్యుల నియామక పోస్టులు భారీగా పెంపు.. మొత్తం ఎన్ని పోస్టులున్నాయంటే?

**అమరావతి- ప్రజాజ్వాల:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరు 2న వైద్యుల నియామకాల కోసం జారీ చేసిన నోటిఫికేషన్‌కు అదనంగా మరో 200 పోస్టులను జతచేస్తూ వైద్య ఆరోగ్యశాఖ తాజాగా ప్రకటన జారీ చేసింది. తొలుత ఇచ్చిన నోటిఫికేషన్‌లో మొత్తం 97 పోస్టులు ఉన్నాయి. వీటికి అదనంగా 200 పోస్టులు కలపడంతో మొత్తం పోస్టుల సంఖ్య 297కు పెంచుతున్నట్లు ప్రకటించింది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ వైద్యుల నియామకం కోసం గత ఏడాది డిసెంబరు 2న నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఉద్యోగాలకు అదనంగా మరో 200 పోస్టులను జతచేస్తూ వైద్య ఆరోగ్యశాఖ తాజాగా ప్రకటన జారీ చేసింది. తొలుత ఇచ్చిన నోటిఫికేషన్‌లో మొత్తం 97 పోస్టులు భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. అయితే తాజాగా 200 పోస్టులు కలపడంతో మొత్తం పోస్టుల సంఖ్య 297కు పెరిగింది. తాజాగా జారీచేసిన ప్రకటనలో డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (డీహెచ్ఎస్)కు చెందిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ జనరల్ వైద్యుల పోస్టులు 200 కలిపినట్లు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. ఈ పోస్టులన్నింటినీ రెగ్యులర్ విధానంలో భర్తీ చేయనున్నట్లు తన ప్రకటనలో తెలిపింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు జనవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 31, 2025వ తేదీలోగా ఆన్‌లైన్ దరఖాస్తులు పంపాలని వైద్య ఆరోగ్య శాఖ తన ప్రకటనలో సూచించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు సీఎఫ్‌డబ్ల్యూ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన చల్ల మాధవి



**కుత్బుల్లాపూర్, ప్రజాజ్వాల:**
కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా చల్ల మాధవి గోపాల్ రెడ్డి నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. గురువారం హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన చల్ల మాధవికి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చల్ల గోపాల్ రెడ్డి, తదితరలు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు



**బాచుపల్లి, ప్రజాజ్వాల**
కౌసల్య కాలనీ తెలుగు దేశ కార్యకర్తలు అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం కేక్ కటింగ్ చేసి పేద ప్రజలకి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారణాసి రామ్ ,పాలేటి వెంకట్ రావు,పాలేటి ఉపేంద్ర , వేములపల్లి శ్రీనివాస్ రావు ,పి.కోటేశ్వర్ రావు,పి.జితేంద్ర ,సత్య ,చింతమనేని కవిత సూరపనేని సాయి, తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇంటికి వెళ్లి పుష్పగుచ్ఛాలు ఇస్తున్న లెక్చరర్లు.. ఎందుకో తెలుసా..?



హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

సాధారణంగా ప్రేయసి, ప్రియులు ప్రేమపూర్వకంగా బొకేలను ఇచ్చి పుచ్చుకుంటారు. గౌరవ అతిథులు, ఉన్నతాధికారులకు కూడా పూలు, బొకేలు ఇస్తుంటారు. మరి ముఖ్యంగా కాలేజీ యువత.. లవర్స్ కు పూల బొకేలు ఇవ్వడం కామన్. కానీ, ఇక్కడ మాత్రం కాలేజీ విద్యార్థుల ఇళ్లకు వెళ్లి లెక్చరర్లు పూల బొకేలు ఇస్తున్నారు. లెక్చరర్లు.. కాలేజీ విద్యార్థులకు ఎందుకు పూల బొకేలు ఇస్తున్నారో తెలుసు కోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.వి పట్టణ, గ్రామీణ ప్రాంతాలు అని తేడా లేకుండా పేరెంట్స్ తమ పిల్లలను చదివించేందుకు ప్రైవేటు స్కూల్స్, కాలేజీల వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో విద్యార్థుల చేరిక తగ్గిపోతోంది. విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల కోసం టీచర్లు గ్రామాల్లో తిరుగుతూ బడిలో చేరాలని ప్రచారం చేస్తుంటారు. ఇందుకోసం ప్రభుత్వం బడిబాట అని కార్యక్రమాన్ని కూడా చేపడుతోంది. ప్రభుత్వ స్కూళ్లలో డ్రాప్ అవుట్ విద్యార్థులను మళ్ళీ స్కూలుకు రప్పించేందుకు టీచర్లు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చి తీసుకు వస్తుంటారు. డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను కాలేజీకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు వినూత్న ప్రయత్నం చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రతి ఏటా విద్యార్థుల చేరిక శాతం పడిపోతుంది. వివిధ కారణాలతో డుమ్మా కొట్టే, మధ్యలో చదువుమానేసిన విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చేసేందుకు లెక్చరర్లు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటర్ విద్యార్థుల పరీక్షలు సమీపిస్తుండడంతో మధ్యలో కాలేజీ మానేసిన విద్యార్థులను కాలేజీకి రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. లెక్చరర్లే స్వయంగా విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పుష్ప గుచ్ఛాలు ఇచ్చి కాలేజీకి రావాలని కోరుతున్నారు. గరిడేపల్లి, పొనుగోడు, అబ్బిరెడ్డి గూడెం తదితర గ్రామాల్లో 15 మంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పుష్ప గుచ్చాలు ఇచ్చి ఆహ్వానించారు. ఇంటర్ బోర్డు అధికారుల ఆదేశాల మేరకు విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని లెక్చరర్లు తెలిపారు. వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను కాలేజీకి తీసుకువచ్చేందుకు మా ప్రయత్నమని లెక్చరర్లు చెబుతున్నారు. ఈ వినూత్న కార్యక్రమంలో లెక్చరర్లు మద్దిమడుగు సైదులు, కర్నాటి శ్రీనివాస్, ప్రసాద్, నర్సింహాచారి, అపర్ణ ఉన్నారు. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు చేపట్టిన వినూత్నకార్యక్రమాన్ని మరి కొన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కూడా ఫాలో అవుతున్నారు.


# విద్యుత్ సరఫరాలో అంతరాయం.. అనుమానంతో ఎంక్వైరీ చేస్తే.. వెలుగులోకి సంచలనాలు!



హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

రెండు మీటర్లున్న కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఒకటి వర్క్ చేయకుండా చేసి, మరో దానిపై కేవలం రూ.200, కుదిరితే అంతకంటే తక్కువ బిల్లు వచ్చేలా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారు. గత కొన్నిరోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. దీంతో అసలు తంతు వెలుగుచూసింది. ట్రిపుల్ బెడ్ రూం ఇంటికి నెలకు వచ్చిన కరెంట్ బిల్లు రూ.72.. అలాగే కమర్షియల్ బిల్డింగ్‌కు వచ్చిన బిల్.. రూ.200. ఎక్కువగా కమర్షియల్ కాంప్లెక్స్‌లు, పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్స్ ఉండే చోట ఇంత తక్కువ బిల్లు వస్తుందంటే అధికారులకు వెంటనే అనుమానం కలుగుతుంది కదా..! కానీ శేరిలింగంపల్లి తారానగర్ సెక్షన్ పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బందికి మాత్రం ఎలాంటి డౌట్ రాలేదు. స్థానికులే విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో.. వారి ఎంక్వైరీలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్ మహానగరంలోని శేరిలింగంపల్లి, హుడా ట్రేడ్ సెంటర్‌లోని గాంధీ ఎస్టేట్.. డీ బ్లాక్‌లో తరచూ కరెంట్ సంబంధిత సమస్యలు వస్తున్నాయి. దీనిపై విచారించగా.. కొందరు దొంగతనంగా విద్యుత్తు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. విజిలెన్స్ అధికారులకు కంప్లైంట్ చేయడంతో వారు సీన్‌లోకి వచ్చారు. దీంతో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. కొన్ని నెలలుగా ఓ ట్రిపుల్ బెడ్ రూమ్ ఇంటికి అతి తక్కువగా వచ్చినట్లు గుర్తించారు. కొన్నిసార్లు అయితే కేవలం రూ.72 మాత్రమే వచ్చినట్లుగా దర్యాప్తులో వెల్లడైంది. రెండు మీటర్లున్న కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఒకటి వర్క్ చేయకుండా చేసి, మరో దానిపై కేవలం రూ.200, కుదిరితే అంతకంటే తక్కువ బిల్లు వచ్చేలా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారు. విజిలెన్స్ అధికారుల పరిశీలనలో ఈ తంతు వెలుగుచూసింది. ఇలా కొన్ని వేల యూనిట్లు విద్యుత్తు అక్రమంగా వినియోగించినట్లు నిర్ధారణ అయింది. దీనిపై విజిలెన్స్ అధికారుల దర్యాప్తు చేస్తున్నారని తారానగర్ ఏఈ సుమన్ చెప్పారు. ఇంత తక్కువ బిల్లులు వస్తున్న విషయం మీ సిబ్బంది ఎందుకు పసిగట్టలేకపోయారు అని అడిగితే.. సమాధానం దాటవేశారు.

# అకస్మాత్తుగా క్లాస్ నుండి బయటకు వచ్చిన విద్యార్థి.. మూడవ అంతస్తు నుండి దూకాడు!



అనంతపూర్– ప్రజాజ్వాల ప్రతినిధి

అనంతపూర్ జిల్లాలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య తీవ్ర కలకలం సృష్టిస్తోంది. అందరు చూస్తుండగానే విద్యార్థి చరణ్ ఆత్మహత్య చేసుకున్న తీరు అందరిని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన కాలేజీ సెక్యూరిటీ కెమెరాలో రికార్డయింది. క్లాస్ రూమ్‌లో నుంచి సరదా బయటకు నడుచుకుంటూ వచ్చిన విద్యార్థి, మూడవ అంతస్తు పైనుంచి దూకాడు. అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చరణ్ సడెన్‌గా కాలేజ్ బిల్డింగ్‌పై నుంచి దూకేశాడు. క్లాస్ రూం నుంచి బయటకు వచ్చి.. అంతా చూస్తుండగానే మూడో అంతస్తు రెయిలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గం మధ్యలోనే ప్రాణాలు కోల్పోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు ఇంకా తెలియలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కాలేజ్ ఎదుట ఆందోళనను నిర్వహించాయి.ఇంటర్ విద్యార్థి చరణ్ ఆత్మహత్య చేసుకున్న తీరు అందరిని కలచివేసింది. ఈ హృదయ విదారక ఘటన కాలేజీ సెక్యూరిటీ కెమెరాలో రికార్డయింది. ఓ ప్రైవేట్ కాలేజీకి చెందిన విద్యార్థి ఉదయం 10:15 గంటల సమయంలో అకస్మాత్తుగా తరగతి మధ్యలో బయటకు వచ్చి ఈ చర్యకు పూనుకున్నాడు. విద్యార్థి క్లాస్ రూమ్ నుంచి బయటకు వచ్చిన తర్వాత భవనం అంచుపై నుంచి దూకినట్లు సీసీటీవీ ఫుటేజీలో కనిపించింది.ఘటన జరిగిన సమయంలో క్లాస్‌లో పాఠాలు జరుగుతున్నాయి. ఆ విద్యార్థి ఎలాంటి కమ్యూనికేషన్ లేకుండా క్లాస్ నుంచి వెళ్లిపోయినట్లు వీడియోలో స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత నేరుగా భవనం అంచుకు చేరుకుని మూడో అంతస్తు నుంచి కిందకు దూకాడు. విద్యార్థి ఈ చర్య పాల్పడ్డ వెంటనే, అతని సహవిద్యార్థులు బయటికి పరిగెత్తారు. హుటాహుటీన విద్యార్థి చరణ్‌ను ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.

# భార్యను చంపి..కుక్కర్‌లో ఉడికించి.. హత్యకు అసలు కారణం అదేనా?




హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

హైదరాబాద్ మీర్‌పేట్‌లో మహిళా మర్డర్ కేసులో.. ఖాకీలు షాకయ్యే నిజాలు బయటికొస్తున్నాయి. భార్యను చంపిన గురుమూర్తి.. డెడ్‌బాడీ లేకుండా జాగ్రత్తపడ్డాడు. అయితే ఆనవాళ్లు సేకరించడం పోలీసులకు సవాల్‌గా మారింది. అసలు ఆ స్టోరీ ఏంటంటే.? ఇప్పుడు తెలుసుకుందామా మరి. వెంకట మాధవి హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో గంటకో నిజాన్ని బయటపెడుతున్నాడు కిల్లర్ గురుమూర్తి. ఓ మహిళతో వివాహేతర సంబంధం కారణంగానే గురుమూర్తి ఈ దారుణానికి ఒడిగట్టినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా ఆయన మొబైల్‌లో ఓ మహిళ ఫోటోలు గుర్తించినట్టు సమాచారం. ఇదే విషయమై వారిద్దరి మధ్య గొడవ జరిగినట్టుగా తెలుస్తోంది. అయితే పోలీసుల నుంచి ఈ కేసు విషయమై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉంటే.. గురుమూర్తి నడిపిన క్రైమ్ కథ ఖాకీలతో పాటు సభ్య సమాజాన్ని నివ్వెరపోయేలా చేస్తోంది.అసలేం జరిగిందంటే..గురుమూర్తి ఆర్మీలో పనిచేసి రిటైర్ అయ్యాడు. 13ఏళ్ల క్రితం మాధవిని పెళ్లి చేసుకున్నాడు. ఇద్దరు పిల్లల తండ్రి అయినా భార్యను అనుమానించడం మానలేదు. అనుమానం పెనుభూతమై.. భార్యను చంపాలని స్కెచ్చేశాడు. సంక్రాంతి సెలవుల్ని అడ్డం పెట్టుకుని.. పిల్లల్ని అత్తామామ ఇంటికి పంపాడు. రెండు రోజుల తర్వాత అంటే ఈ నెల 15న మాధవిని కిరాతకంగా చంపేశాడు. మటన్ కొట్టే చెక్కముక్కను ఉపయోగించి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. కుక్కర్‌లో ఉడకబెట్టి.. ఆ తర్వాత ఎండబెట్టి పొడిగా మార్చాడు. పౌడర్‌ని జిల్లెలగూడ చందన చెరువులో కలిపేశాడు. ఈ క్రమంలో యూట్యూబ్‌లో మర్డర్ చేశాక ఎస్కేప్ ఎలా అనే వీడియోలను పదే పదే చూశాడట గురుమూర్తి. ఎవరికీ అనుమానం రాకుండా మాధవి తనతో గొడవ పెట్టుకుని ఇంట్లోంచి వెళ్లిపోయిందని నమ్మించాడు. కానీ మాధవి తల్లిదండ్రులు గురుమూర్తి మాటల్ని నమ్మలేదు. తమ బిడ్డ ఆచూకీ చెప్పాలని మీర్‌పేట్ పోలీసుల్ని ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. గురుమూర్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తే.. భయంకరమైన నిజాలు బయటికొచ్చాయి. మృగాన్ని మించిన కిరాతకం సైకోలు సిగ్గుపడే అమానవీయం.. గురుమూర్తిని ప్రశ్నిస్తున్న పోలీసులు.. స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తున్నారు. దాని ఆధారంగా ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు.

# రెండువైపులా వేర్వేరు డిజైన్లు, రంగులతో ఇక్కత్ పట్టుచీర.. చేనేత కళాకారుడి అద్భుత సృష్టి..



హైదరాబాద్ – ప్రజాజ్వాల ప్రతినిధి

టై అండ్ డై డిజైనింగ్, మగ్గంతో పాటు వీవింగ్‌లో సైతం ప్రత్యేకమైన పరిజ్ఞానాన్ని వినియోగించి 15 రోజులు మగ్గంపై నేసి రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, రంగులు కలిగిన ఉల్టా లేని పట్టు చీరను తయారు చేశారు. దీంతోపాటు కొత్త డిజైన్లతో 3 శాంపిల్ ఇక్కత్ పట్టుచీరలను రూపొందించారు. వీటికి పేటెంట్ కోసం భరత్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కత్‌లో సాధ్యం కాని ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి.. పరిశ్రమకు కొత్త ఇమేజ్ తీసుకొస్తున్న భరత్ ప్రతిభను కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారులు, స్థానికులు ప్రశంసిస్తున్నారు.రెండువైపులా వేర్వేరు డిజైన్లు, రంగులతో ఇక్కత్ పట్టుచీర.. చేనేత కళాకారుడి అద్భుత సృష్టి.. ప్రపంచవ్యాప్తంగా మగువలు మెచ్చే పట్టు చీరలకు ప్రసిద్ధి పోచంపల్లి. చేనేత కార్మికుల నైపుణ్యానికి ప్రతీక ఇక్కడి ఈ చీరలు. సృజనాత్మకత, నూతన డిజైన్లతో వస్త్రాల తయారీ ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపానికి నిదర్శనం. రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను నేసి తెలంగాణ చేనేత ఘనతను ఓ కళాకారుడు ఔరా అనిపించాడు. ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపాలు ఖండాంతర ఖ్యాతిని సాధించాయి. ఈ ప్రాంతంలోని నేతన్నలు ఎన్నో చేనేత పురస్కారాలను అందుకున్నారు. తాజాగా ఓ యువ చేనేత కళాకారుడు రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను సృష్టించాడు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన సాయిని భరత్ అనే యువ చేనేత కళాకారుడు అద్భుత కళ రూపాలను రూపొందిస్తున్నాడు. ఎంటెక్ చేసిన సాయిని భరత్ కు చేనేత పై ఎంతో మక్కువ. అంది వస్తున్న టెక్నాలజీ సహాయంతో చేనేత రంగంలో అద్భుతాలు సృష్టించాలని ప్రయత్నించాడు. ఇందులో భాగంగానే కొన్నేళ్ల క్రితం భరత్ మొదటి సారిగా రెండు వేర్వేరు రంగులు, డిజైన్లు కలిగిన ఇక్కత్ దుపట్టాను మగ్గంపై తయారు చేశారు. ఎంతో కళాత్మకంగా దుపట్టాను రూపొందించి నందుకు గాను 2018లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అదే స్ఫూర్తితో ఇక్కత్ కీర్తిని ఖండాంతరం చేయాలని రెండున్నర ఏళ్లు కష్టపడి, ఎంతో సృజనాత్మకంగా ఆలోచించి ఒక చీరకు వేర్వేరు డిజైన్లు, రంగులు వచ్చేలా అభివృద్ధి చేశారు.అనంతరం టై అండ్ డై డిజైనింగ్, మగ్గంతో పాటు వీవింగ్‌లో సైతం ప్రత్యేకమైన పరిజ్ఞానాన్ని వినియోగించి 15 రోజులు మగ్గంపై నేసి రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, రంగులు కలిగిన ఉల్టా లేని పట్టు చీరను తయారు చేశారు. దీంతోపాటు కొత్త డిజైన్లతో 3 శాంపిల్ ఇక్కత్ పట్టుచీరలను రూపొందించారు. వీటికి పేటెంట్ కోసం భరత్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కత్‌లో సాధ్యం కాని ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి.. పరిశ్రమకు కొత్త ఇమేజ్ తీసుకొస్తున్న భరత్ ప్రతిభను కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారులు, స్థానికులు ప్రశంసిస్తున్నారు. పట్టుచీరలే కాకుండా భవిష్యత్తులో ఫర్నిషింగ్ వస్త్రాలనూ రూపొందించనున్నట్లు భరత్ తెలిపారు.

# తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం..

## రాజమండ్రిలో ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా! మహిళ మృతి



రాజమండ్రి– ప్రజాజ్వాల ప్రతినిధి

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు గామన్ వంతెనపై బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన కావేరి ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది. మద్యం మత్తులో డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడపడంతో రోడ్డుపై పల్టీలు కొడుతూ అల్లంత దూరాన బస్సు బోల్తా పడింది. ఈ ఘటనలో ఓ యువతి అక్కడికక్కడే మృతి చెందింది.. ప్రయాణికులతో నిండుగా ఉన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు రోడ్డుపై సాఫీగా వెళ్తుంది. బస్సులోని వారంతా నిశ్చింతగా గాఢనిద్రలో ఉన్నారు. ఇంతలో ఒక్కసారిగా భారీ కుదుపు. ఏం జరిగిందో తెలుసుకునేలోపు బస్సు రోడ్డుపై పల్టీలు కొడుతూ అల్లంత దూరంలో బోల్తా పడింది. బస్సులోని ప్రయాణికులంతా చింతవందరగా పడిపోయారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో గురువారం తెల్లవారు జామున ఆ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాజమండ్రి దివాన్ చెరువు హైవేపై ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ప్రమాద సమయంలో బస్సులో 60 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదంలో కోమలి 21 సంవత్సరాలు మహిళ అక్కడికక్కడే మృతి చెందగా.. దాదాపు బస్సులోని ప్రయాణికులంతా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో 28 మంది ప్రయాణికులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న రాజానగరం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.వైజాగ్ నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దివాన్ చెరువు గామాన్ బ్రిడ్జ్ హైవేపై కావేరీ ట్రావెల్స్ బస్సు ఒక్కసారిగా బోల్తా పడి.. రోడ్డుపై ఫిల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడకక్కడే మహిళ మృతి చెందగా.. మరో మహిళకు కాలు తెగిపోయింది. క్షతగాత్రులందరినీ రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా.. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే ఇంత ప్రమాదం జరిగినా 50 మందికి పైగా ప్రయాణికులు, చిన్నారులు ప్రాణాలతో బయటపడటం విశేషం. రోడ్డుపై బస్సు అడ్డదిడ్డంగా పడిపోవడంతో.. ఆ మార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. బస్సు ప్రమాదంలో గాయపడ్డ వారిలో 26 మందిని రాజమండ్రి ఆస్పత్రికి తరలించగా ఇందులో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యం, మద్యం మత్తులో ఉన్న కారణంగా అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. పైగా బస్సు బోల్తాపడిన విషయం పోలీసులకు ఆలస్యం తెలియడంతో పోలీసులు, ఇతర సహాయక సిబ్బంది అక్కడికి చేరుకునేలోపు క్షతగాత్రులు దాదాపు గంటపాటు రోడ్డుపై విలవిల్లాడి పోయారు.

# రైతు పొలం దున్నుతుండగా.. గట్టిగా ఏదో తగిలింది.. పరీక్షించి చూడగా..

అమరావతి:–ప్రజాజ్వాల ప్రతినిధి

తంబళ్లపల్లె సమీపంలో ఓ రైతు పొలం దున్నుతుండగా ఏదో రాయి మాదిరిగా తగిలినట్లు అనిపించింది. దీంతో అనుమానం వచ్చి.. ఆగి చూడగా.. అదేదో విగ్రహంలా అనిపించింది.. మట్టిని తొలగించి.. శుభ్రపరచగా.. అది పురాతన మహావిష్ణువు విగ్రహంగా వెల్లడైంది. దీంతో విగ్రహాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు ఆ ప్రాంతానికి వస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో అద్భుతం చోటుచేసుకుంది. పొలం దున్నుతుండగా పురాతన విష్ణు మూర్తి విగ్రహం బయటపడింది. తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటగడ్డపల్లె ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది. ఈ మహా విష్ణువు విగ్రహం దాదాపు మూడు అడుగుల ఎత్తు ఉంది. దానిపై ఉన్న మట్టిని తొలగించి శుభ్రపరిచారు. ఈ విషయం తెలియడంతో ప్రజలు భారీగా తరలివచ్చి.. విగ్రహాన్ని దర్శించుకుంటున్నారు.. స్వామివారి పూజలు చేస్తున్నారు. ఈ విషయం స్థానిక అధికారులకు తెలియడంతో స్పాట్‌కు వచ్చి విజిల్ చేశారు. వ్యవసాయ క్షేత్రంలో బయటపడిన ఆ విగ్రహాన్ని పరిశీలించారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు ఆ చేనును ఎవరూ దున్నకూడదని తహసీల్దార్ ఆదేశించారు. అయితే కొద్ది రోజుల క్రితం మండలంలోని కోటకొండలో కూడా.. మరో రెండు దేవతా విగ్రహాలు సైతం బయటపడ్డట్లు స్థానికులు చెబుతున్నారు. మద్దిరాళ్లపల్లెకు చెందిన రంగారావు పొలాన్ని వెంకటేష్ అనే రైతు కౌలుకు తీసుకుని సాగు చేస్తుండగా ఈ విగ్రహాలు బయటపడినట్లు తెలిపారు. దీంతో ఆ ప్రాంతంలో పురాతన ఆలయాలకు సంబంధించిన అవశేషాలు ఉండి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో త్వరలోనే ఆ ప్రాంతంలో పురావస్తు శాఖ అధికారులు పరిశీలన జరపనున్నారు. పొలంలో బయటపడిన ఈ మహా విష్ణువు విగ్రహం ఏ కాలం నాటిదో పురావస్తు పురావస్తు శాఖ వారు వెల్లడించాల్సి ఉంది. ఈ విగ్రహం బయటపడిన అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఒకే ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు.. 65 ఏళ్ల రికార్డ్ బ్రేక్.. రంజీలో సరికొత్త చరిత్ర.. ఎవరో తెలుసా?



రంజీ ట్రోఫీలో ఉత్తరాఖండ్‌పై గుజరాత్ బౌలర్ సిద్ధార్థ్ దేశాయ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు తీశాడు. గుజరాత్‌కు చెందిన ఏ బౌలర్‌కైనా ఇదే అత్యుత్తమ ప్రదర్శన. ఈ క్రమంలో 65 ఏళ్ల నాటి రికార్డ్ బ్రేక్ చేసి సంచలనంగా మారాడు. ఆ వివరాలేంటో ఓసారి చూద్దాం..అహ్మదాబాద్‌లోని గుజరాత్ కాలేజ్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం ఉత్తరాఖండ్‌తో జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో స్పిన్నర్ సిద్ధార్థ్ దేశాయ్ 9 వికెట్లు పడగొట్టాడు. ఇది ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో గుజరాత్ బౌలర్ అత్యుత్తమ ప్రదర్శన. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ సిద్ధార్థ్ 36 పరుగులిచ్చి 9 వికెట్లు తీశాడు. అతను 1960-61 సీజన్‌లో సౌరాష్ట్రపై 21 పరుగులకు 8 వికెట్లు తీసి జసుభాయ్ మోతీభాయ్ పటేల్ రికార్డును బద్దలు కొట్టాడు.గుజరాత్ తరపున విశాల్ బి జైస్వాల్ 10వ వికెట్ తీశాడు. దీని కారణంగా ఉత్తరాఖండ్ 30 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌటైంది. నాలుగు బంతుల వ్యవధిలో పిఎస్ ఖండూరి, సమర్థ్ ఆర్, యువరాజ్ చౌదరిని అవుట్ చేయడంతో సిద్ధార్థ్ ఐదో ఓవర్‌లో 9 వికెట్లు పడగొట్టాడు. కునాల్ చండేలా ఎల్‌బీడబ్ల్యూ, మయాంక్ మిశ్రాను అవుట్ చేసిన తర్వాత, అతను మొదటి 15 ఓవర్లలో తన 5 వికెట్లను పూర్తి చేశాడు.47 బంతుల్లో 30 పరుగులు చేసిన ఓపెనర్ అవనీష్ సుధా రూపంలో సిద్ధార్థ్ ఆరో వికెట్ పడింది. ఆ తర్వాత అతను ఆదిత్య తారే, అభయ్ నేగి, డి ధపోలను ఔట్ చేశాడు. గత ఏడాది నవంబర్‌లో హర్యానాకు చెందిన అన్షుల్ కాంబోజ్ కేరళతో జరిగిన మ్యాచ్‌లో ఎఫ్‌సి క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో మొత్తం 10 వికెట్లు తీసిన ఆరో భారతీయుడిగా నిలిచాడు.




# అంపైర్ నిర్ణయంపై నిరసన.. కట్‌చేస్తే.. ఒక మ్యాచ్ నుంచి నిషేధం.. ఎవరంటే?





రంజీ ట్రోఫీ రెండో అంచె మొదలైంది. మ్యాచ్‌లు జోరుగా సాగుతున్నాయి. టీమిండియా స్టార్ ప్లేయర్లు బరిలోకి దిగారు. అయితే, వీరంతా ఘోరంగా విఫలమయ్యారు. ఈ క్రమంలో ఓ ప్లేయర్ ఒక మ్యాచ్ నుంచి నిషేధం గురించి వార్తలు వస్తున్నాయి. రంజీ ట్రోఫీ ఆరో రౌండ్ ప్రారంభమైంది. ఈసారి ఈ టోర్నీలో చాలా మంది స్టార్ ప్లేయర్లు ఆడుతున్నారు. అయితే బరోడాతో మ్యాచ్‌కు ముందు మహారాష్ట్రకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వారి స్టార్ బ్యాట్స్‌మెన్ అంకిత్ బావ్నే ఈ మ్యాచ్‌లో ఆడలేకపోతున్నాడు. వాస్తవానికి, బావ్నే ఒక మ్యాచ్ నుంచి నిషేధానికి గురయ్యాడు. ఈ మ్యాచ్‌లో అతను పాల్గొనలేకపోవడానికి ఇదే కారణం. అంపైర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఔట్ ఇచ్చినా మైదానం వీడకపోవడంతో అతడిపై నిషేధం విధించారు. ఈ సంఘటన మహారాష్ట్ర జట్టు సర్వీసెస్‌తో ఆడుతున్న ఐదో రౌండ్ మ్యాచ్‌కు సంబంధించినది.నవంబర్ ప్రారంభంలో సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో మహారాష్ట్రకు బావ్నే కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ప్రకారం, ఫీల్డర్‌కి క్యాచ్‌కి ముందు బంతి నేలపై పడినప్పటికీ, అతను స్లిప్‌లో క్యాచ్ అవుట్‌గా ప్రకటించబడ్డాడు . ఈ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం కాదు. అందువల్ల సమీక్ష వ్యవస్థ కూడా అందుబాటులో లేదు. బావ్నే అతను కోరుకున్నప్పటికీ సమీక్ష చేయలేదు.అయితే, మైదానం వీడేందుకు మాత్రం ఇష్టపడలేదు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా అతను 15 నిమిషాల పాటు తన నిరసనను కొనసాగించాడు. దీని కారణంగా ఆట నిలిచిపోయింది. తర్వాత, మ్యాచ్ రిఫరీ, మహారాష్ట్ర కోచ్ జోక్యంతో, బావ్నే మైదానం విడిచిపెట్టాడు. మ్యాచ్ పునఃప్రారం భించారు. ఆ సమయంలో ఇండి యా ఎ తరపున ఆస్ట్రేలియా టూ ర్‌లో ఆడుతున్న రుతురాజ్ గైక్వాడ్ కూడా తన సోషల్ మీడియాలో రీప్లేలను పంచుకోవడం ద్వారా నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపాడు.ఈ మ్యాచ్ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ, విజ య్ హజారే ట్రోఫీలు నిర్వహి ంచారు. బావ్నే ఈ రెండు టోర్నీ ల్లోనూ మహారాష్ట్ర తరపున ఆడుతున్నట్లు కనిపించింది. ఇప్పుడు రంజీ ట్రోఫీ తిరిగి వచ్చిన వెంటనే అతనిపై చర్యలు తీసుకున్నారు. బావ్నే నిషేధించడం మహారాష్ట్రకు పెద్ద దెబ్బ. ఎందుకంటే, అతను ఈ సీజన్‌లో తన జట్టు కోసం అత్యధిక పరుగులు చేశాడు. బావ్నే ఈ సీజన్‌లో ఒక సెంచరీ, రెండు అర్ధ సెంచరీలతో కలిపి 361 పరుగులు చేశాడు.

# టీమిండియాకు బ్యాడ్ న్యూస్.. గాయపడిన కేకేఆర్ కాస్ట్లీ ఆల్ రౌండర్



రంజీ ట్రోఫీలో భాగంగా గురువారం నుంచి మొదలైన కేరళ వర్సెస్ మధ్యప్రదేశ్ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ వెంకటేష్ అయ్యర్ గాయపడ్డాడు. మధ్యప్రదేశ్ తరపున ఆడుతున్న అతను తన కుడి చీలమండ గాయంతో మైదానం వీడాల్సి వచ్చింది. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్ సహా పలువురు స్టార్ ప్లేయర్‌లు ప్రస్తుతం రంజీ ట్రోఫీలో బిజీగా ఉన్నారు. గురువారం నుంచి ప్రారంభమైన రంజీ ట్రోఫీ రెండో అంచెలో తమ సొంత జట్టు తరపున స్టార్ ప్లేయర్లు రంగంలోకి దిగారు. ఇదిలా ఉంటే, టోర్నమెంట్ నుంచి భారత ఆల్ రౌండర్ గురించి బ్యాడ్ న్యూస్ వచ్చింది. భారత ఆల్ రౌండర్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు చీలమండ గాయంతో మైదానం వీడాల్సి వచ్చింది. ఈ వార్త కోల్‌కతా నైట్ రైడర్స్‌కు కూడా పెద్ద షాక్‌గా మారింది.గురువారం జరిగిన రంజీ ట్రోఫీలో ఆల్‌రౌండర్ వెంకటేష్ అయ్యర్ గాయపడ్డాడు. కేరళతో మధ్యప్రదేశ్ తరపున ఆడుతున్నప్పుడు, అతను తన కుడి చీలమండను మెలితిప్పాడు. ఆ తర్వాత నొప్పితో మూలుగుతూ కుప్పకూలాడు. వెంటనే మైదానంలో ఉన్న ఫిజియో అతనికి చికిత్స అందించారు. ఆ తర్వాత అతను మైదానం వదిలి వెళ్ళవలసి వచ్చింది.

గాయం కారణంగా మైదానం వీడిన అయ్యర్.. టాస్ గెలిచిన కేరళ మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది, ఆ తర్వాత మధ్యప్రదేశ్ కష్టాల్లో పడింది. ఒకానొక సమయంలో మధ్యప్రదేశ్ కేవలం 49 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత అయ్యర్ ఇన్నింగ్స్‌ను హ్యాండిల్ చేయడానికి క్రీజులోకి వచ్చాడు. అతను చీలమండ గాయం కారణంగా డ్రెస్సింగ్ రూమ్‌కి తిరిగి రావాల్సి వచ్చింది. అతను మూడు బంతుల్లో రెండు పరుగులు చేశాడు. అయ్యర్ గాయం కోల్‌కతాలో ఉద్రిక్తతను పెంచింది. వాస్తవానికి మార్చి 21 నుంచి ప్రారంభమవుతుంది. ఈ సీజన్‌లో కోల్‌కతా అతడిని రూ.23.75 కోట్లకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో అయ్యర్ ఒకరు. కుప్పకూలిన మధ్యప్రదేశ్ బ్యాటింగ్..కేరళ ధాటికి మధ్యప్రదేశ్ బ్యాటింగ్ దెబ్బతింది. మధ్యప్రదేశ్ ఓపెనర్లు హర్ష్ గావ్లీని 7 పరుగుల వద్ద, హిమాన్షు మంత్రి 15 పరుగుల వద్ద ఎం నిధేష్ అవుట్ చేశాడు. ఆ తర్వాత రజత్ పాటిదార్‌ను ఖాతా తెరవడానికి కూడా అనుమతించలేదు. వీరితో పాటు ఆర్యన్ పాండే, కుమార్ కార్తికేయ సింగ్‌లు చౌకగా పెవిలియన్ చేరారు.

# రంజీలో తుస్సుమన్న టీమిండియా దిగ్గజాలు.. 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన స్టార్ ప్లేయర్లు



పేరుకే స్టార్ ప్లేయర్లు.. కానీ, నిరూపించుకోవడంలో మాత్రం ఈ దిగ్గజాలంతా ఘోరంగా విఫలమయ్యారు. రంజీ ట్రోఫీలో రోహిత్, పంత్, అయ్యర్, గిల్, యశస్వి తమ ప్రదర్శనతో ఏమాత్రం ఆకట్టుకోలేకపోయారు. దీంతో వీరంతా కేవలం 10 పరుగుల మార్క్‌ను దాటలేకపోయారు. రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్.. వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్‌లో సూపర్‌స్టార్లే. కానీ, భారత క్రికెట్‌లోని ఈ స్టార్లందరూ రంజీ ట్రోఫీలో ఘోరంగా విఫలమయ్యారు. చాలా కాలం తర్వాత రంజీ ట్రోఫీలో ఆడేందుకు వచ్చిన ఈ ఆటగాళ్లందరూ తమ తమ సొంత జట్లకు ప్రదర్శన చేయడంలో విఫలమయ్యారు. జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ రెండో అర్ధభాగం ప్రారంభం కాగా, దానితో పాటు దేశవాళీ క్రికెట్‌లో కూడా ఈ ఆటగాళ్ల ప్రదర్శన కనిపించింది. అయితే, వీళ్ల తొలి ఇన్నింగ్స్ ఆశించిన స్థాయిలో లేదు.

10 పరుగులు కూడా చేయలేక విఫలం..ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. అయితే, వీరంతా మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో 10 పరుగులు కూడా చేయలేకపోయారు. అంటే వీరంతా రెండంకెల స్కోరును కూడా తాకలేక పెవిలియన్ బాట పట్టారు.శుభమన్ గిల్ 4 పరుగులు..పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్‌మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు.1 పరుగు కంటే ఎక్కువ స్కోరు చేయలేకపోయిర పంత్..రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు.రోహిత్ యశస్విల జోడీ విఫలం..రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ కలిసి టెస్టు క్రికెట్‌లో టీమిండియాకు ఓపెనింగ్ ఇచ్చారు. కానీ, ప్రస్తుతం వీరిద్దరూ టెస్టు క్రికెట్‌లో భారత్‌కు పెద్ద భాగస్వామ్యాలు నెలకొల్పడంలో విఫలమయ్యారు. అదే విధంగా జమ్మూకశ్మీర్‌తో జరిగిన రంజీ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. వీరిద్దరూ కలిసి ముంబైకి కేవలం 6 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని అందించారు. ఏ ఒక్క బ్యాట్స్‌మెన్ కూడా భారీ ఇన్నింగ్స్ ఆడలేదు. యశస్వి జైస్వాల్ 8 బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ 19 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ, అతను కూడా 10 పరుగుల మార్కును దాటలేకపోయాడు. రోహిత్ కేవలం 3 పరుగులు మాత్రమే చేశాడు.శ్రేయాస్ అయ్యర్ కూడా 11 పరుగులకు మించి ముందుకు సాగలే..టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.

# 18 ఏళ్ల తర్వాత గురువు రికార్డ్ బ్రేక్ చేసిన శిష్యుడు.. కోల్‌కత్తాలో అరుదైన సీన్



సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అభిషేక్ శర్మ 79 పరుగులతో చేసిన అద్భుతమైన ఇన్నింగ్స్ భారత్‌కు సులభమైన విజయాన్ని నమోదు చేయడంలో సహాయపడింది. అయితే, అభిషేక్ కేవలం 20 బంతుల్లో హాఫ్ సెంచరీని బద్దలు కొట్టడం ద్వారా అతని గురువు యువరాజ్ సింగ్ 2 ప్రధాన రికార్డులను బద్దలు కొట్టాడు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమిండియా 2025ను విజయంతో ప్రారంభించింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ ఇచ్చిన 133 పరుగుల సవాలును టీమిండియా 12.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. టీమిండియా విజయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో అభిషేక్ 79 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పాటు ఈ మ్యాచ్‌లో 250 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో హాఫ్ సెంచరీ చేసిన అభిషేక్ శర్మ.. టీమిండియా మాజీ ఆటగాడు, అతని మెంటార్ యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. 255 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన అభిషేక్ 3 ఫోర్లు, 6 సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. భారత్‌లో భారత ఆటగాడు సాధించిన మూడో వేగవంతమైన అర్ధ సెంచరీ ఇది. ఇది కాకుండా, అభి కేవలం 20 బంతుల్లో తన అర్ధ సెంచరీని పూర్తి చేయడం ద్వారా తన క్రికెట్ గురువు యువరాజ్ సింగ్ రికార్డును కూడా సమం చేశాడు. నిజానికి 2009లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ సింగ్ 20 బంతుల్లో ఫిఫ్టీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 34 బంతుల్లో మొత్తం 79 పరుగులు చేశాడు. ఈసారి 232.35 స్ట్రైక్ రేట్‌తో 5 ఫోర్లు, 8 సిక్సర్లు బాదాడు. దీంతో 18 ఏళ్ల క్రితం యువరాజ్ సింగ్ నెలకొల్పిన రికార్డును అభిషేక్ శర్మ బద్దలు కొట్టాడు. నిజానికి ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో 8 సిక్సర్లు బాదిన తొలి భారతీయుడిగా అభిషేక్ శర్మ నిలిచాడు. ఇంతకు ముందు 2007 టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌పై యువరాజ్ సింగ్ 7 సిక్సర్లు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో యువరాజ్ 6 బంతుల్లో వరుసగా 6 సిక్సర్లు బాది ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# టెర్రరిస్టుల భయంతో కుటుంబానికి దూరం.. కట్‌చేస్తే..

## రంజీలో టీమిండియా స్టార్లను వణికించిన ఇర్ఫాన్ పఠాన్ శిష్యుడు



రంజీ ట్రోఫీలో ఆరో రౌండ్ జరుగుతోంది. ముంబై, జమ్మూకశ్మీర్ జట్ల మధ్య జరుగుతోన్న మ్యాచ్‌లో 31 ఏళ్ల యువకుడు హీరోగా అవతరించాడు. రోహిత్ శర్మ, అజింక్యా రహానే వంటి భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లకు పెవిలియన్ దారి చూపించాడు. దీంతో ముంబై జట్టు కేవలం 120 పరుగులకే పెవిలియన్ చేరింది. ఈ రంజీ సెన్సెషన్ 11 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో ఆరో రౌండ్ ప్రారంభమైంది. ఈ సమయంలో ముంబై, జమ్మూకశ్మీర్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. జనవరి 23 గురువారం నుంచి జరుగుతోన్న ఈ మ్యాచ్‌లో కశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన ఉమర్ నజీర్ హీరోగా నిలిచాడు. రోహిత్ శర్మ, అజింక్యా రహానే వంటి భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లకు పెవిలియన్ దారి చూపించాడు. ఆ తర్వాత భారత్ తరపున ఆడిన శివమ్ దూబే వికెట్ తీశాడు. రంజీ ట్రోఫీలో ఆరో రౌండ్ ప్రారంభమైంది. ఈ సమయంలో ముంబై, జమ్మూకశ్మీర్ మధ్య మ్యాచ్ జరుగుతోంది. జనవరి 23 గురువారం నుంచి జరుగుతోన్న ఈ మ్యాచ్‌లో కశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన ఉమర్ నజీర్ హీరోగా నిలిచాడు. రోహిత్ శర్మ, అజింక్యా రహానే వంటి భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్‌లకు పెవిలియన్ దారి చూపించాడు. ఆ తర్వాత భారత్ తరపున ఆడిన శివమ్ దూబే వికెట్ తీశాడు. ఇది కాకుండా, వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ హార్దిక్ తమోర్‌ను అవుట్ చేయడం ద్వారా, అతను ఒంటరిగా ముంబై బలమైన బ్యాటింగ్ లైనప్ వెన్ను విరిచాడు. కానీ అతను ఇంతకుముందు ఎంతో భయంకరమైన జీవితం గడిపాడు. ఈ జీవితం నుంచి బయటపడిన ఒమర్ నజీర్ రంజీలో ఎలా విధ్వంసం సృష్టిస్తున్నాడో ఇప్పుడు తెలుసుకుందాం. ఇది కాకుండా, వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ హార్దిక్ తమోర్‌ను అవుట్ చేయడం ద్వారా, అతను ఒంటరిగా ముంబై బలమైన బ్యాటింగ్ లైనప్ వెన్ను విరిచాడు. కానీ అతను ఇంతకుముందు ఎంతో భయంకరమైన జీవితం గడిపాడు. ఈ జీవితం నుంచి బయటపడిన ఒమర్ నజీర్ రంజీలో ఎలా విధ్వంసం సృష్టిస్తున్నాడో ఇప్పుడు తెలుసుకుందాం. జమ్మూ కాశ్మీర్ కోసం అద్భుత ప్రదర్శన చేసిన 31 ఏళ్ల ఉమర్ నజీర్ కథ పోరాటాలతో నిండి ఉంది. అతను పుట్టిన వెంటనే అతని పోరాటం ప్రారంభమైంది. ఉమర్ 1993లో కాశ్మీర్‌లోని పుల్వామాలో జన్మించాడు. ఈ జిల్లా ఉగ్రవాదులకు బలమైన కోటగా పరిగణిస్తుంటారు. ఉమర్ ఈ భయంతో పెరిగాడు. ఫిబ్రవరి 2019లో ఇక్కడ భారత సైన్యంపై తీవ్రవాద దాడి జరిగిందని, ఇందులో సుమారు 40 మంది సైనికులు అమరులయ్యారు. దీన్ని బట్టి ఇక్కడ సామాన్యుల జీవనం ఎంత దుర్భరంగా ఉందో ఊహించుకోవచ్చు. అయితే, ఏ కష్టమూ ఉమర్‌ను క్రికెట్ ఆడకుండా ఆపలేకపోయింది. అతను అన్ని సవాళ్ల మధ్య ఆడటం ప్రారంభించాడు. జమ్మూ, కాశ్మీర్ అండర్-19, ఆపై సీనియర్ జట్టులో భాగమయ్యాడు.జమ్మూ కాశ్మీర్ కోసం అద్భుత ప్రదర్శన చేసిన 31 ఏళ్ల ఉమర్ నజీర్ కథ పోరాటాలతో నిండి ఉంది. అతను పుట్టిన వెంటనే అతని పోరాటం ప్రారంభమైంది. ఉమర్ 1993లో కాశ్మీర్‌లోని పుల్వామాలో జన్మించాడు. ఈ జిల్లా ఉగ్రవాదులకు బలమైన కోటగా పరిగణిస్తుంటారు. ఉమర్ ఈ భయంతో పెరిగాడు. ఫిబ్రవరి 2019లో ఇక్కడ భారత సైన్యంపై తీవ్రవాద దాడి జరిగిందని, ఇందులో సుమారు 40 మంది సైనికులు అమరులయ్యారు. దీన్ని బట్టి ఇక్కడ సామాన్యుల జీవనం ఎంత దుర్భరంగా ఉందో ఊహించుకోవచ్చు. అయితే, ఏ కష్టమూ ఉమర్‌ను క్రికెట్ ఆడకుండా ఆపలేకపోయింది. అతను అన్ని సవాళ్ల మధ్య ఆడటం ప్రారంభించాడు. జమ్మూ, కాశ్మీర్ అండర్-19, ఆపై సీనియర్ జట్టులో భాగమయ్యాడు.జమ్మూ కాశ్మీర్‌లో ఒమర్ నజీర్‌కు వనరులు ఎప్పుడూ సవాలుగా ఉండేవి. అందువల్ల అతను చాలాసార్లు నగరం, రాష్ట్రం వెలుపలకు వెళ్ళవలసి వచ్చింది. కానీ, 2019 సంవత్సరంలో ఈ సవాలు రెట్టింపు అయింది. సెక్షన్ 370 రద్దుతో రాష్ట్రంలో భద్రతను పెంచారు. ముఖ్యంగా కశ్మీర్‌లో సైన్యం అప్రమత్తమైంది. దీంతో పాటు ఇంటర్నెట్‌ను నిలిపివేసి, టెలిఫోన్ లైన్లను కట్ చేశారు. ఈ కారణంగా అతను తన కుటుంబం, స్నేహితుల నుంచి పూర్తిగా దూరమయ్యాడు. అతను తన ఇంటికి తిరిగి రాలేకపోయాడు. వారితో మాట్లాడలేకపోయాడు. కొన్ని నెలలపాటు కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. జమ్మూ కాశ్మీర్‌లో ఒమర్ నజీర్‌కు వనరులు ఎప్పుడూ సవాలుగా ఉండేవి. అందువల్ల అతను చాలాసార్లు నగరం, రాష్ట్రం వెలుపలకు వెళ్ళవలసి వచ్చింది. కానీ, 2019 సంవత్సరంలో ఈ సవాలు రెట్టింపు అయింది. సెక్షన్ 370 రద్దుతో రాష్ట్రంలో భద్రతను పెంచారు. ముఖ్యంగా కశ్మీర్‌లో సైన్యం అప్రమత్తమైంది. దీంతో పాటు ఇంటర్నెట్‌ను నిలిపివేసి, టెలిఫోన్ లైన్లను కట్ చేశారు. ఈ కారణంగా అతను తన కుటుంబం, స్నేహితుల నుంచి పూర్తిగా దూరమయ్యాడు. అతను తన ఇంటికి తిరిగి రాలేకపోయాడు. వారితో మాట్లాడలేకపోయాడు. కొన్ని నెలలపాటు కుటుంబానికి దూరంగా ఉండాల్సి వచ్చింది.



# స్టార్ హీరోయిన్‌కు ఇదే చిట్ట చివరి ఛాన్స్

కొన్నేళ్ల పాటు టాలీవుడ్ లో అగ్ర కథానాయికగా కెరీర్ ని సాగించింది పూజా హెగ్డే. టాలీవుడ్ అగ్ర హీరోలందరి సరసనా నటించింది. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్, మహేష్, నాగచైతన్య, అఖిల్ సహా టాప్ హీరోలు అవకాశాలిచ్చి ఎంకరేజ్ చేసారు. అయితే అనూహ్యంగా తన కెరీర్ డౌన్ ఫాల్ మొదలైంది. టాలీవుడ్ లో కొన్ని అవకాశాలు వచ్చినట్టే వచ్చి ముఖం చాటేసాయి. అదే సమయంలో పూజా తన స్టాఫ్ కి జీతభత్యాలు విలాసాల పేరుతో నిర్మాతల నుంచి భారీగా డబ్బు డిమాండ్ చేస్తోందని విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలన్న కేంద్ర మంత్రి కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి పూజా అనూహ్యంగా ఎగ్జిట్ అయింది. కోలీవుడ్ లోను అగ్ర హీరోలు అవకాశాలిచ్చినా కానీ సరైన విజయం దక్కక రేసులో వెనకబడిపోయింది. ప్రస్తుతం బాలీవుడ్ లో మాత్రమే నటిస్తోంది. అక్కడ కూడా అరకొర అవకాశాలే. రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహించిన %-%దేవా%-%లో పూజాకు అవకాశం దక్కింది. ఇందులో షాహిద్ కపూర్ లాంటి స్టార్ హీరో సరసన నటించే అవకాశం లభించింది. కానీ ఇది కూడా తనకు అంతగా కలిసిరాదని అర్థమైపోతోంది. ఇందులో షాహిద్ డామినేషన్ ముందు ఏదీ నిలబడటం లేదు. ఇతర నటీనటులు అస్సలు కనిపించడం లేదు. అతడు రౌడీ పోలీస్ పాత్రలో ఇరగదీస్తున్నాడు. షాహిద్ గెటప్, డ్యాన్సులు, యాక్షన్, మాసిజం ప్రతిదీ విజువల్ గా హైలైట్ కావడంతో పూజా హెగ్డే అంతగా హైలైట్ కాలేదు. టోన్ డౌన్ గా చూపించడం చూస్తుంటే, ఈసారి కూడా తనకు గుర్తింపు దక్కడం కష్టమనే తేలిపోయింది. ఇటీవల భాసద్ మచ్చా అనే పాటను విడుదల చేశారు. దీనిలో షాహిద్ ఎనర్జిటిక్ స్టెప్పుల ముందు ఇంకేదీ నిలబడలేదు. అతడు బేసిగ్గానే అద్భుతమైన డ్యాన్సర్ కావడంతో ఇతర పాత్రలు హైలైట్ గా కనిపించడం లేదు. పూజా పాత్రను పూర్తిగా హైడ్ చేసినట్టుగా కనిపిస్తోంది. భారీ యాక్షన్ చిత్రం దేవా విజయం సాధిస్తే, అది పూజాకు మరో అవకాశం ఇస్తుంది. లేదంటే ఇదే చిట్టిచివరి అవకాశంగా భావించాల్సి ఉంటుంది.

## డాకు మహరాణులు స్పెషల్ అట్రాక్షన్..!




సినిమాలో బాలకృష్ణ యాక్షన్ సన్నివేశాలతో పాటు ముగ్గురు ముద్దుగుమ్మలు చాలా స్పెషల్‌గా నిలిచారంటూ సినీ విశ్లేషకులతో పాటు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాలకృష్ణ, బాబీ కాంబోలో వచ్చిన డాకు మహారాజ్ సినిమాకి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. సినిమాకు అన్ని చోట్ల డీసెంట్ ఓపెనింగ్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చిత్ర యూనిట్ సభ్యులు సినిమా హిట్ అంటూ సక్సెస్ మీట్ ఏర్పాటు చేశారు, సినిమా యూనిట్ సభ్యులు అంతా సక్సెస్ పార్టీ చేసుకున్నారు. త్వరలో అనంతపురంలో భారీ ఎత్తున విజయోత్సవ వేడుక జరుపుకుంటామని అధికారికంగా నిర్మాత నాగవంశీ ప్రకటించాడు. సినిమాలో బాలకృష్ణ యాక్షన్ సన్నివేశాలతో పాటు ముగ్గురు ముద్దుగుమ్మలు చాలా స్పెషల్‌గా నిలిచారంటూ సినీ విశ్లేషకులతో పాటు ప్రేక్షకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలన్న కేంద్ర మంత్రి సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ కనిపించింది. సినిమాలో ఆమె పాత్ర నిడివి కొంత సమయం అయినా కీలకమైన డాకు సన్నివేశాల్లో ఆమె కనిపించడం వల్ల ఆకట్టుకుంది. ప్రగ్యా జైస్వాల్ మెయిన్ లీడ్ హీరోయిన్ అయినా ఫస్ట్ హాఫ్ మొత్తం బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా అందంతో మెప్పించింది. పోలీస్ ఆఫీసర్‌గా ఊర్వశి రౌతేలా కనిపించింది. ఆ సన్నివేశాల్లో ఊర్వశి అదరగొట్టింది. ఒకటి రెండు యాక్షన్ సన్నివేశాల్లోనూ తన సత్తా చాటింది. ఇక దబిడి దిబిడి సాంగ్‌తో మతి పోగొట్టింది. డాన్స్ విషయంలో మరోసారి తెలుగు ప్రేక్షకులు ఊర్వశి గురించి మాట్లాడుకునే రేంజ్‌లో డాన్స్ చేసి మెప్పించింది. %గూశ్రీంశీ =ఘుం% – ఆ ఇద్దరు హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గిందా? ఇక ఈ సినిమాలో కనిపించిన మరో ముద్దుగుమ్మ శ్రద్ధా శ్రీనాథ్. ఈమె బాలకృష్ణకు జోడీగా నటించకున్నా సినిమాలో అత్యంత కీలకమైన పాత్రలో నటించింది. తక్కువ సమయం కనిపించినా కథ మెయిన్‌గా ఆమె చుట్టూ తిరుగుతూ ఉంటుంది. చివర్లో ఆమె పాత్ర ద్వారా వచ్చే ట్విస్ట్‌కి ప్రేక్షకుల మతి పోతుంది. కలెక్టర్ పాత్రలో శ్రద్ధా ఆకట్టుకుంది. నటనతో మరోసారి తన ప్రతిభ చాటుకుంది. మొదట నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్ర అనే ప్రచారం జరిగింది. కానీ ఊహకు అందని విధంగా ఆమె పాత్ర ఈ సినిమాలో ఉంది. అలా ముగ్గురు ముద్దుగుమ్మలు సినిమాలో మెయిన్ ఎట్రాక్షన్‌గా నిలిచారు. డాకు మహారాజ్ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు ఓవర్ హై వోల్టేజ్ స్థాయికి చేరినప్పుడు ఈ ముగ్గురు హీరోయిన్స్ అందంతో బ్యాలన్స్ చేశారని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఊర్వశి రౌతేలా కనిపించే ఫస్ట్ హాఫ్ సన్నివేశాలు బాగున్నాయి. ఆమె కనిపించే సన్నివేశాలకు మాస్ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు. ఊర్వశి రౌతేలా తెలుగు ఫిల్మ్ మేకర్స్‌కి లక్కీ ఛామ్‌గా మారింది.

## ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలన్న కేంద్ర మంత్రి



బాలీవుడ్ స్టార్ హీరోయిన్, ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ'. గత ఏడాది కాలంగా ఈ సినిమా వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం ఎంపీగా ఉన్న కంగనా ఈ సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు రెడీ అయ్యింది. ఇంతకు ముందు సినిమా విడుదలకు సెన్సార్ సమస్యలు అడ్డుగా నిలిచాయి. ఇప్పుడు ఆ సమస్యల నుంచి బయట పడ్డ ఎమర్జెన్సీ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో దేశంలో విధించిన ఎమర్జెన్సీ పరిస్థితులు కళ్లకు కట్టినట్టు చూపించే ఉద్దేశ్యంతో ఈ సినిమాను రూపొందించినట్లు చెబుతున్నారు. ఆ ఇద్దరు హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గిందా? తాజాగా ఈ సినిమాను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రీమియర్ వేసి చూపించారు. నాగపూర్‌లో ఈ సినిమా ప్రీమియర్ షోను చూసిన నితిన్ గడ్కారి చిత్ర యూనిట్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. దేశ చరిత్రలో చీకటి రోజులను ప్రతి ఒక్కరికీ చూపించేందుకు ఈ సినిమాను తీసుకు రావడం అభినందనీయం. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను తప్పకుండా చూడాలి అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు. సినిమాలోని ప్రతి సన్నివేశాన్ని చక్కగా రూపొందించారు అంటూ చిత్ర యూనిట్ సభ్యులను మంత్రి కొనియాడారు. సినిమాపై అంచనాలు పెంచే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. ఈ సినిమాలో ఇందిరా గాంధీ పాత్రలో నటించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన కంగనా రనౌత్‌పై నితిన్ గడ్కారి ప్రశంసలు కురిపించారు. భారీ ఎత్తున అంచనాలున్న ఈ సినిమాను దేశ వ్యాప్తంగా విడుదల చేయడం కోసం కంగనా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. ఈ మధ్య కాలంలో ఇలాంటి వివాదాస్పద సినిమాలకు మంచి స్పందన దక్కుతుంది. ఇప్పటికే వివాదాల వల్ల సినిమాకు చాలా పబ్లిసిటీ దక్కింది. అప్పటి పరిస్థితులను తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నాం అంటూ సోషల్ మీడియా ద్వారా కంగనా రనౌత్‌కి మద్దతు తెలుపుతున్న వారు చాలా మంది ఉన్నారు. %గూశ్రీంశీ =ఘుం% – 'గేమ్ ఛేంజర్'.. అలా చేస్తే రిజల్ట్ మరోలా ఉండేదా? ఇక కొందరు మాత్రం ఎమర్జెన్సీకి తీవ్రంగా వ్యతిరేకంగా ఉన్నారు. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన విషయాలను తప్పుదోవ పట్టిస్తూ ఈ సినిమాను రూపొందించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దేశంలో గొప్ప నేతల్లో ఇందిరా గాంధీ ఒకరు. ఆమె ప్రతిష్టను దెబ్బ తీసే కుట్ర జరుగుతోంది అంటూ కొందరు ఆరోపిస్తున్నారు.

## సుకుమార్ అభిమాన హీరో ఇతడే!



మరి పాన్ ఇండియా సంచలనం సుకుమార్ అభిమాన హీరో ఎవరో? తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఇండస్ట్రీలో అభిమాన హీరో ఎవరు? ఏహీరో స్ఫూర్తితో పరిశ్రమకు వచ్చారంటే? అందరి నోట వినిపించేది మెగాస్టార్ చిరంజీవి మాట. డైరెక్టర్ అయినా? హీరో అయినా? క్యారెక్టర్ ఆర్టిస్ట్ అయినా? ఆయన స్ఫూర్తితోనే ఇండస్ట్రీలోకి వచ్చామని చెబుతారు. అభిమానించే హీరో గా చిరంజీవి నామ స్మరణే చేస్తుంటారు. మరి పాన్ ఇండియా సంచలనం సుకుమార్ అభిమాన హీరో ఎవరో? తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. అతడే యాంగ్రీమెన్ రాజశేఖర్. అవును. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూడాలన్న కేంద్ర మంత్రి సుకుమార్ అభిమానించే స్టార్ రాజశేఖర్. తన అభిమాన హీరో వల్ల తాను ఇండస్ట్రీలో ఏదైనా? చేయగలను అనే నమ్మకం కలిగిందని సుకుమార్ అన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని లెక్కలు మాష్టారు రివీల్ చేసారు. రాజశే ఖర్ నటించిన 'అంకుశం', 'ఆహుతి', 'అగ్రహం', 'తలంబ్రాలు', 'మగాడు' లాంటి సినిమాలు తనని ఎంతగానో ప్రభావితం చేసాయన్నారు. చదువుకునే రోజుల్లో రాజశేఖర్ సినిమాలు బాగా చూసే వాడినన్నారు. అలాంటివి చూసి తన స్నేహితులు వన్స్ మోర్ అంటూ ఎంకరేజ్ చేసేవారన్నారు. ఇమేటేట్ చేయడం వల్ల అభి మానులు కూడా ఏర్పాడ్డరన్నారు. సినిమాల్లోకి వెళ్తే ఏదైనా చేయగలను అనే నమ్మకం అప్పుడే తనకి కలిగిం దన్నారు. అలా సుకుమార్ కెరీర్ లో రాజశేఖర్ కూడా కీలకంగా మారారని చెప్పొచ్చు. రాజశేఖర్ ఒకప్పుడు ఎంత పెద్ద స్టార్ అన్నది అందరికీ తెలిసిందే. అతడికంటూ ప్రత్యేకమైన అభిమానులున్నారు. ఆ ఇద్దరు హీరోలకు ఫ్యాన్ ఫాలోయింగ్ తగ్గిందా? ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ చేసుకున్నారు.

## పెళ్లి, తిరుపతి, ముగ్గురు పిల్లలు...

# జాన్వీ ఫ్యూచర్ ప్లాన్ ఇదే

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి చాలా కాలం అవుతోంది. టాలీవుడ్ ప్రేక్షకుల ఎదురు చూపులకు తెర దించుతూ 'దేవర' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్‌లో దక్కని హిట్ టాలీవుడ్‌లో జాన్వీ కపూర్‌కి దక్కింది. జాన్వీ కపూర్ ప్రస్తుతం రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇంకా పలు తెలుగు సినిమాల నుంచి ఆఫర్‌లు వస్తున్నా ఈ అమ్మడు మాత్రం హిందీ సినిమాలపై ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పటికే పలు సార్లు జాన్వీ కపూర్ తన పెళ్లి గురించి మాట్లాడింది. తాను తిరుపతిలో పెళ్లి చేసుకుంటాను అంటూ గతంలోనే జాన్వీ కపూర్ చెప్పుకొచ్చింది. తాజాగా కరణ్ జోహార్ టాక్ షోలో జాన్వీ కపూర్ మరోసారి పాల్గొంది. ఆ సమయంలో జాన్వీ కపూర్ మాట్లాడుతూ తాను పెళ్లి చేసుకోవాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ కచ్చితంగా తాను తిరుమలలో పెళ్లి చేసుకుని ముగ్గురు పిల్లలతో కలిసి తిరుమలలోనే సెటిల్ అవ్వాలి అన్నది కోరిక. పెళ్లి తర్వాత సినిమాలకు గుడ్ బై చెప్పి భర్త, పిల్లలతో తిరుమలలో ఉంటూ, ప్రతి రోజూ అరటి ఆకులో అన్నం తింటూ, గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ జీవితాన్ని సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను. ఆ సమయంలో మణిరత్నం సినిమాల్లోని సాంగ్స్ ఉండాలని ఆశ పడుతున్నాను అంది. జాన్వీ కపూర్ కి ముగ్గురు పిల్లల కోరిక విచిత్రంగా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఈమధ్య కాలంలో ఎక్కువ శాతం మంది స్టార్స్, సెలబ్రిటీలు, సాదారణ జనాలు అంతా ఇద్దరు పిల్లలను కోరుకుంటున్నారు. కానీ జాన్వీ కపూర్ మాత్రం ముగ్గురు పిల్లలను కోరుకోవడం ఒకింత ఆశ్చర్యంగా ఉందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో జాన్వీ కపూర్ కోరికల గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. హీరోయిన్‌గా మంచి జోరు మీదున్న జాన్వీ కపూర్ ఒక వయసు వచ్చి, ఆఫర్లు తగ్గిన తర్వాత సినిమా ఇండస్ట్రీకి దూరం అయ్యి పెళ్లి చేసుకుని తిరుమలలో జీవితాన్ని గడపడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అయితే ఫ్యామిలీతో ఆమె నిజంగానే తిరుమలలో ఉంటుందా అనేది అనుమానమే. జాన్వీ కపూర్ కి తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి అంటే చాలా ఇష్టం. తల్లి ఉన్నప్పుడు రెగ్యులర్‌గా వచ్చిన జాన్వీ, తల్లి చనిపోయిన తర్వాత కూడా రెగ్యులర్‌గా శ్రీవారిని దర్శించుకునేందుకు వస్తూ ఉంటుంది. నెలలో ఒకసారి తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు సాంప్రదాయ లుక్‌లో రావడం, ఏదైనా ప్రత్యేక రోజుల్లోనూ ఆమె శ్రీవారిని దర్శించుకోవడం మనం చూస్తూనే ఉంటాం. సినిమా ఇండస్ట్రీకి చెందిన వారు చాలా అరుదుగా తిరుమల శ్రీవారిని దర్శించుకుంటూ ఉంటారు. అయితే జాన్వీ కపూర్ మాత్రం రెగ్యులర్‌గా స్వామి వారిని దర్శించుకుంటూ ఉంటుంది. ఆమెకు ఉన్న భక్తిని చూస్తే ముచ్చటేస్తుందని కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటారు.



Prajajwala Telugu Daily : Printer, Publisher and Owned by APPIKONDA BHAVANI ,[LATE] A.BHASKAR RAO, Head Office: Vizag, T.S.Branch Office Address: plot no: 204, Road No:7 venus Rocks Heights, Devendra Nagar-Gajularamaram Quthbullapur, Hyderabad- 500055: prajajwalatelangana@gmail.com cell. no. 9700070315, RNI No. APTEL 2010/33400.